ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 04, నవంబర్ 2022 | 16 పేజీలు

## మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్



16లో...

# ముచ్చటగా.. మూడు వాటాలు







2 లో..

ఏంటండీ.. వసూలు చేసేదంతా మేమే వాడుకుంటున్నామని అనుకుంటున్నారా ఏంటి మీరు. ఈ డబ్బులను మా పై అధికారులకు పంపిస్తే వారు క్యాడర్‌ను బట్టి ఇంత డబ్బులు అంటూ మాకు తిరిగి వాటాల రూపంలో ఇస్తుంటారు. అయినా ఇదంతా ఒక చైన్ సిస్టంలా ఉంటుంది. అందరికీ ఇందులో లింకులుంటాయి. మే మొక్కళ్లమే దగా చేస్తున్నామంటే కుదరదు.. అన్నట్లు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారుల తీరు, వారి ప్రవర్తన కనిపిస్తోంది. తామేం చేసినా ఏం కాదులే... తమను అడిగే వారు ఎవరున్నారని... అయినా అందరూ మనోళ్లేగా... ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.. అయినా ఉన్నతాధికారులేమన్నా తక్కువతిన్నారా.. వారు కూడా మాకంటే ఎక్కువ వాటానే పుచ్చుకుంటున్నారు.. అయినా మా గురించి నిజాలు బయటికి వస్తే... ముందు దోషులుగా నిలబడేది ఉన్నతాధికారులే కదా అన్నట్లు సిబ్బంది వ్యవహరిస్తున్నారు. అంతేకదా మరి.. కిందిస్థాయి సిబ్బందికి రూపాయి ఇస్తే పై అధికారులు మాత్రం పది రూపాయలు దోచుకుంటున్నారన్నది అందరికీ తెలిసిందే. అందుకేనేమో జిల్లా రవాణాశాఖలో అవినీతి అక్రమాలు జరుగుతున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. **కొత్తగూడెం, ప్రభాతవార్త:**

వరంగల్, హైదరాబాద్ అధికారులదే పెత్తనం
రోజుకు రూ.లక్ష నుంచి రూ.లక్షాయాభై వేల వరకు వసూలు
రవాణాశాఖలో అవినీతి తిమింగలాలు
మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్న ప్రయివేట్ ఏజెంట్లు
అధికారులకు నెలనెలా లక్షల్లో ముడుపులు చెల్లిస్తున్న ఏజెంట్లు

వరంగల్, హైదరాబాద్‌లో ఉండే ఉన్నతాధికారులు పెత్తనం చేస్తూ అవినీతిని పెంచి పోషిస్తున్నారని పలువురు చెప్పున్నారు. రోజుకు కనీసం రూ.1.50 లక్షల కంటే ఎక్కువ డబ్బులనే వసూలూ చేసి అధికారులకు పంపిస్తుంటారనేది వాస్తవం. ఈ డబ్బులను ఎప్పటికప్పుడు అధికారులు వాటాల రూపంలో పంచిపెట్టేస్తున్నారంటా... అందుకే రవాణాశాఖలో ఇంత అవినీతి జరుగుతున్నా అసలు నిజాలు బయటికి రావడం లేదు. దీనికితోడు ప్రభుత్వం ఏజెంట్ల వ్యవస్థను రద్దు చేసినప్పటికీ ఇద్దరు ప్రైవేట్ ఏజెంట్లు మాత్రం దర్జాగా కార్యాలయానికి వచ్చి మద్యం మత్తులో సిబ్బందిపై దుర్భాషలాడుతూ హల్‌చల్ చేస్తున్నారు. ఎందుకంటే వారు ఒక్కో ఏజెంట్ అధికారులకు



జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో దగ్గరుండి మరి పనులు చేయిస్తున్న ఏజెంట్లు

# విద్యార్థులపై ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### -గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ

**భద్రాచలం, ప్రభాతవార్త :** గురుకులం పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులపై సంబంధిత ప్రిన్సిపాల్‌ను అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్ సంబంధిత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని గురుకులం ఆర్సిఓలతో గురుకుల కళాశాల, పాఠశాలల ప్రిన్సిపాల్‌లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థుల పరంగా సంబంధిత ప్రిన్సిపాల్‌లు ఉపాధ్యాయులు చాలా క్రమశిక్షణగా ఉండాలని వారికి మోనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారము సమయానుకూలంగా



2లో...

# కార్మికులకు భద్రత.. కరువు!



ఖాళీగా దర్శనమిస్తున్న లేబర్ ఆఫీస్




2 లో..

నెలల తరబడి వెట్టి చాకిరి..
జీతాలకు నోచుకోని కార్మికులు
కనీస వేతనం అమలు చేయని వైనం
భద్రాద్రిలో కార్మిక చట్టాలకు తిలోధకాలు
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్

-నెలల తరబడి వెట్టి చాకిరి .. జీతాలకు నోచుకోని కార్మికులు

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు సుమారుగా సంవత్సరం నుండి జీతాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు

**భద్రాచలం, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సుమారు కోటి మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారు. కాగా కార్మికులకు కనీస వేతనం కల్పించేందుకు ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని 1945లో అమలులోకి తీసుకు వచ్చింది. ఈ చట్టప్రకారం మహిళలకు, పురుషులకు సమాన వేతనం కల్పిస్తూ గతంలో ఉన్న 12 గంటల పని సమయాన్ని 8 గంటలకు కుదిస్తూ చట్టం చేసింది. ఆనాటి నుండి కార్మికులు కార్పొరేట్ సంస్థల నుండి గ్రామీణ స్థాయి వర్తక షాపుల వరకు 8 గంటల పనిదినాన్ని పాటిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకోవడానికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఈఎస్ఐ, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక పథకాలను అమలులోకి తీసుకువచ్చింది. అయితే ఈ పథకాలను అమలులోకి తీసుకురావాల్సి న స్థానిక లేబర్ ఆఫీసర్‌ల నిర్లక్ష్యం కారణంగా క్షేత్రస్థాయిలో పథకాల ఫలాలు, కార్మికులు అనుభవించలేక పోతున్నారు. నేటికీ ఉమ్మడి ఏపీలో అమలులో ఉన్న కనీస వేతనమే అమలు చేస్తున్నారంటే కార్మికుల పట్ల ఈ పాలకుల నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

## ముచ్చటగా మూడు వాటాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

లక్షల రూపాయలు లంచంగా ఇస్తున్నారని పలువురు చెప్తున్నారు.

**– ముచ్చటగా మూడు వాటాలు...**

రవాణాశాఖలో వచ్చే అక్రమ సొమ్ము... పాపపు సంపాదనను అధికారులు ముచ్చటగా మూడు వాటాలు వేస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రిగారితో పాటు ఉన్నతాధికారులకు ఒక వాటా, జిల్లా కార్యాలయం నుంచి వసూలు చేసి పంపించే వారికి మరో వాటా ఇలా మూడు వాటాలు వేసుకొని వచ్చిన రాబడిని పంచుకుంటున్నారు. అయితే ప్రభుత్వ ఖజానాలో చేరాల్సిన సొమ్ము మొత్తం అనధికారికంగా అధికారుల జేబుల్లోకి వచ్చి పడుతోందని, ఈ దందాకు అడ్డూఅదుపు లేకుండా పోతోందని ప్రజలు చెప్తున్నారు. అయితే కొంతమంది ఎక్కువ డబ్బులను ఎర చూపించి ఫిట్‌నెస్ లేని వాహనాలకు సైతం ఫిట్ ఉన్నట్లు ధృవీకరణ పొందుతున్నారు. దీంతో కొన్ని సందర్భాల్లో అన్‌పిట్ అయిన వాహనాలు ప్రమాదాల బారిన పడి ప్రాణనష్టాలు జరిగిన సంఘటనలు కూడా లేకపోలేదు. అదే విధంగా హెవీ లోడింగ్, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, వాహనాల పత్రాలు సరిగా ఉన్నాయా లేవా అని పరిశీలించి లేనివాటికి జరిమానాలు విధిస్తారు. అందులో కూడా ప్రభుత్వానికి వందల రూపాయలు లెక్కలు చూపించి వారు మాత్రం వేలల్లోనే వసూలు చేసుకొని తమ జేబులు నింపుకుంటున్నారు. ఒక్కో అధికారికి వారు సంపాదించే సంపాదన కంటే దొడ్డిదారిన వచ్చే డబ్బులే ఎక్కువగా ఉన్నాయి. అందుకే లంచం తీసుకోవడం నేరమని తెలిసినా గుట్టుచప్పుడు కాకుండా కాజేసుకుంటున్నారు.

**– కలెక్టర్‌కు తెలియకుండానే రహస్యంగా వసూళ్లు**

ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాగా ఉన్న సమయంలో కలెక్టరేట్‌లో ఖమ్మంలో ఉండేది. అయితే ఇక్కడ ఏం జరిగినా ఎక్కువ తెలిసేది కాదు... కానీ నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌కు అతి చేరువలోనే రవాణాశాఖ కార్యాలయం ఉంది. అయితే కలెక్టర్ కనుసన్నల్లోనే జిల్లలోని అన్ని శాఖలు పనిచేయాల్సి ఉంటుంది. అన్ని శాఖలు ఆయన నేతృత్వంలోనే కార్యకలాపాలు చేస్తుంటాయి. కానీ రవాణాశాఖా మాత్రం రొటీన్‌కు భిన్నంగా తనదైన స్టైల్‌లో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. కలెక్టర్‌కు తెలిసినా ఏం కాదులే అన్నట్లుగా సిబ్బంది వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాబాస్ సమీపంలోనే ఉన్నాకానీ ఆయనేం చేసుకుంటాడులే అనుకుంటున్నారో ఏమో కానీ అసలు కలెక్టర్ ఉన్నారనే భయం కూడా లేకుండా పోతోందని, లేదంటే ఇంతలా అవినీతికి పాల్పడరని వాహనదారులు చెప్తున్నారు. కలెక్టర్ సార్ స్పందించి రవాణాశాఖలో జరుగుతున్న అవినీతికి కళ్లెం వేయాలని పలువురు కోరుతున్నారు.

**– మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్న ప్రైవేట్ ఏజెంట్లు**

ప్రభుత్వం రవాణాశాఖలో ఏజెంట్ వ్యవస్థను రద్దు చేసినా కొంతమంది ప్రైవేట్ ఏజెంట్లు మాత్రం అక్రమ సంపాదన వైపు అడుగులు వేస్తున్నారు. అయితే రవాణాశాఖ జిల్లా అధికారితో పాటు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అండదండలతో ఏజెంట్లు మళ్లీ రంగప్రవేశం చేస్తున్నారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేసిన వారికి సంబంధించిన పత్రాలు ఇప్పిస్తామంటూ, ఫ్యాన్సీ నంబర్లు ఉండే నంబర్‌ప్లేట్లు ఇప్పిస్తామంటూ వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి అందులో కొంచెం కార్యాలయంలో సిబ్బందికి ఇచ్చి వారు చెప్పినట్లుగా పనులు చేయించుకుంటున్నారు. కేవలం ఇద్దరు ఏజెంట్లు మాత్రమే ఈ దందాకు పాల్పడుతున్నారు. అయితే వీరు దర్జాగా కార్యాలయానికి మద్యం సేవించి వచ్చి సిబ్బందిపై దురుసగా ప్రవర్తిస్తున్నారని, మహిళా అధికారి, సిబ్బందితో దుర్భాషలాడుతూ వారిని దూషిస్తున్నారని కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వాపోతున్నారు. అయితే ఈ ఇద్దరు ఏజెంట్లు లక్షల్లో అధికారులకు వసూలు చేసి ఇస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసమే దర్జాగా ఇలా హల్‌చల్ చేస్తున్నారని పలువురు చెప్తున్నారు.

**– రోజుకు రూ.లక్ష నుంచి రూ.లక్షాయాభై వేల వరకు వసూలు**

రవాణాశాఖలో అవినీతి తిమింగలాలు విచ్చలవిడిగా రెచ్చిపోయి అక్రమ సంపాదనే ధ్యేయంగా మామూళ్లకు అలవాటు పడి అడ్డంగా దోచుకుంటున్నారు. .. లర్నింగ్ లైసెన్సు టెస్టు కోసం ఎంవీఐకి రూ.300, క్లర్క్‌కు రూ.100 కలిపి మొత్తం రూ.400 వసూలు చేస్తారు. ఇలా రోజుకు 30 నుంచి 40 మంది వరకు సుమారు రూ.16 వేలు వసూలవుతాయి.

ఆటో ఫిట్‌నెస్ కోసం రూ.250 చొప్పున పది వాహనాలకు రూ.2500, కార్ ఫిట్ నెస్ కోసం రూ.650 చొప్పున పది వాహనాలకు రూ.6500, బస్,లారీల ఫిట్‌నెస్ కోసం రూ.వెయ్యి చొప్పున సుమారు పది వాహనాలకు రూ.10 వేలు, ట్రాక్టర్లకు ఫిట్‌నెస్ కోసం రూ.800 చొప్పున మొత్తం పది వాహనాలకు రూ.8000 వేలు వసూలు చేస్తారు. ఇదంతా ఒక రోజులో వసులు చేసే డబ్బులు.

.. పర్మిట్ కౌన్సిల్‌కి ఒక్కోదానికి రూ.వెయ్యి చొప్పున మొత్తం పది అప్లికేషన్లకు రూ.10 వేలు, అడ్రెస్ మార్పుల కోసం ఒక్కో వాహనానికి రూ.500 చొప్పున పదింటికి రూ.5 వేలు, ఓనర్‌షిప్ చార్జిల కింద రూ.250 చొప్పున పదింటికి రూ.2500, కొత్త పర్మిట్ కోసం ఒక్కో వాహనానికి రూ.1200 చొప్పున సుమారు 30 వాహనాలకు రూ.36 వేలు, కొత్త ఆర్‌సీల కోసం ఒక్కో వాహనానికి వెయ్యి నుంచి రూ.8 వేల వరకు వసూలు చేస్తారు. ఇలా రోజుకు 30 నుంచి 40 వాహనాలకు రూ.25 వేలు అవుతుంది.

ఇలా ప్రతీరోజు వసూలు చేస్తారు. మొత్తంగా రోజుకు లక్ష రూపాయల నుంచి రూ.1.50 లక్షల వరకు వసూలు అవుతాయి. ఇది అధికారిక లెక్కల ప్రకారం తేలిన వ్యవహారం. ఇవన్నీ కార్యాలయంలో వసూలు చేసే రేట్లే... బయట ఇల్లెందు, మణుగూరు తదితర ప్రాంతాల్లో చేసే వాటికి మాత్రం రేటు డబుల్‌గా ఉం టుందని, ఇంతకంటే ఎక్కువనే వసూలు చేస్తారని చెప్తున్నారు.

## కార్మికులకు భద్రత కరువు!

**(మొదటి పేజీ తరువాయి..)**

గురవుతున్నారు. వారికి ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడెయ్యమని, పెండింగ్ బకాయిలు చెల్లించమని అనేకసార్లు వివిధ రకాలలో వారి నిరసనలను తెలియజేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల అయిన నిదులను వెమ్మటే చెల్లించాలని కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని వేడుకుంటున్నారు.

**కార్మికులకు భద్రత ఉందా ..?**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో చిన్నస్థాయి కిరాణా షాపు నుండి పెద్దస్థాయి షాపింగ్‌మాల్స్‌ల వరకు, ట్రాన్స్‌పోర్ట్‌లు, ప్రైవేటు సంస్థలు వంటివి అనేక వ్యాపార లావాదేవీలు నిర్వహించే సంస్థలు ఉన్నవి. వీటిల్లో వందలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. కనీస వేతన చట్టం ప్రకారం కార్మికులకు యజమాన్యంకు మధ్యన "ఎస్‌ఫాం" అమలు జరగాలి. కానీ ఏ ఒక్క షాపుల్లోను, షాపుల యజమానులకు కార్మికుల ఎస్‌ఫాం అగ్రిమెంట్ చేసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. అటువంటి అగ్రిమెంట్ ఒకటి ఉంటుందని చాలా మంది కార్మికులకు నేటికి తెలియదు. దీనిని అమలు చేయాల్సిన లేబర్ అధికారి పట్టించుకున్న దాఖలు కనిపించడం లేదు. ప్రతి షాపుల వద్ద కార్మికులకు కనీస సౌకర్యాలైన త్రాగునీరు, మరుగుదొడ్ల వసతులు కల్పించాలి. కానీ 70 శాతం షాపులలో అసౌకర్యాలు ఎక్కడా కనిపించవు. అదేవిధంగా ప్రతి షాపు మేజర్లు మాత్రమే వర్కర్‌లుగా నియమించుకోవాలి. లేబర్‌యాక్ట్ ప్రకారం సీనియార్టీని పరిగణలోకి తీసుకుని జీతాలు కేటాయించాలి. అటువంటి దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని కార్మికులు వాపోతున్నారు. ప్రతి షాపు నందు హాజరుపట్టికను అమలు చేయాలి, పనిదినాలు వారంలో ఆరు రోజుల పాటు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేయాలి.కానీ నిబంధనలను త్రుంగలో త్రొక్కి కార్మికుల భద్రతను గాలికి వదిలి ధనార్జనే ధ్యేయంగా ఉదయం 09 గంటల రాత్రి 9 గంటల వరకు సుమారు 12 గంటలు పనిచేపిస్తున్నారని, అనేక మంది మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**–విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్**

కార్మికుల హక్కులను కాపాడడానికి, కార్మికులకు, యజమానులకు వారధిగా నిలబడి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాల్సిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆ దిశగా పనిచేస్తున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదని కార్మిక సంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. కనీసం వర్కర్‌లకు వారంలో ఒక రోజు విశ్రాంతి కల్పించాల్సిన యాజమాన్యాలు ఆదివారం రోజు కూడా పనిచేపించుకుంటూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న యజమానిపై కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. కేవలం షాపులు యజమానులు ఇచ్చే మామూళ్ళ మత్తులో కనీస వేతన చట్టం నియమ నిబంధనలను తృంగలో తొక్కి యజమానులకు కొమ్ము కాస్తున్నారని కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్మిక సంక్షేమ పథకాలను కార్మికుల దరికి చేరనివ్వకుండా కాసులు ముట్టచెప్పిన వారికి ఆ పథకం అమలు అయ్యేటట్లు చూస్తున్నారని, మిగిలిన వారికి కార్మిక సంక్షేమ పథకాల ఫలాలు చేరడం లేదని, కనీసం ఆ పథకాలలో ఏ విధంగా పేరు నమోదు చేసుకోవాలో అవగాహన కూడా కల్పించడం లేదని అనేకమంది కార్మికులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా అధికారులు దృష్టి కేంద్రీకరించి భద్రాచలంలో కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై విచారణ జరిపి స్థానిక అధికారిపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. స్థానిక అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌పై వస్తున్న ఆరోపణల వివరణ కొరకు ప్రభాతవార్త స్థానిక కార్మిక సహాయ కార్మికాధికారి వారి కార్యాలయానికి వెళ్ళగా కార్యాలయంలో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. కార్యాలయం వద్ద ఉన్న అటెండర్‌ను కార్యాలయ అధికారుల గురించి సమాచారం అడగగా .. పై అధికారులు వస్తే వారితో కలిసి వెళ్ళారని తెలిపింది. కనీసం కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కూడా లేకపోవడం గమనార్హం.

## విద్యార్థులపై ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అందించాలని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి ఎటువంటి హాని తలపెట్టవద్దని అన్నారు. పిల్లల యొక్క తల్లిదండ్రులు మనపై ఎంతో ఆశతో మన పాఠశాలల్లో చేర్పిస్తున్నారని కానీ వారిని ఏదో కారణాలతో దండించకూడదని వారు సంబంధిత ప్రిన్సిపాల్‌లకు సూచించారు. పిల్లల యొక్క మానసిక స్థితిగతులను సంబంధిత ప్రిన్సిపాల్‌లు తెలుసుకుని మసులుకోవాలని, వారికి పరీక్షలను సన్నద్ధం అయ్యే విధంగా చూసుకోవాలని దానికి సంబంధిత ఆర్‌సివోలు ఎప్పటికప్పుడు ప్రిన్సిపాల్‌లకు ఉపాధ్యాయులకు సూచనలు అందిస్తూ ఉండాలని తప్పనిసరిగా విద్యార్థులు యొక్క చదువు సక్రమంగా జరిగేలా క్లాసులు నిర్వహించేలా చూడాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలలో ఏ విధంగా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారో అదేవిధంగా సాంఘిక సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో అదే పద్ధతిని అవలంబించేలా సంబంధిత ఆర్సిఓ గురుకులం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత ప్రిన్సిపాల్, అధ్యాపకులకు సూచనలు, సలహాలు అందిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏపీవో జనరల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించిన బాలికలు

**చిట్యాల, నవంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని బావుసింగ్‌పల్లి, అందుకుతండా గ్రామాలకు చెందిన ఇద్దరు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పసుపుల శ్రావ్య, హట్కర్ తిరుమల అనే బాలికలు ఎంబిబిఎస్‌లో సీట్లు సంపాదించి చిట్యాల మండలకీర్తిని చాటారు. సమాచారం తెలుసుకున్న మండల ప్రజలు బాలికలను ప్రశంసలతో మెంచెత్తారు. భావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన పసుపుల రమాదేవి-శ్రీనివాస్ దంపతులకు శ్రావ్య మొదటి కుమార్తె.మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్రావ్య ప్రాథమిక విద్యను జడల్‌పేటలోని శ్రీసాయి విద్యాలయంలో అభ్యసించింది. పదవ తరగతి వరకు హసన్‌పర్తిలోని శ్రీగురుదత్త హైస్కూల్లో పూర్తి చేసి, ఇంటర్ విద్యను హన్మకొండలోని ఎసనఆర్ కాలేజీలో పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంసెట్లో 512మార్కులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటును కైవసం చేసుకుంది. అలాగే అందుకుతండా గ్రామానికి చెందిన హట్కర్ తిరుమల అనే గిరిజన బాలిక నిరుపేద కుటుంబంలో జన్మించింది. చదువుకు పేదరికం అడ్డుకాదని నిరంతరం శ్రమించి ఇంటర్ పూర్తి చేసింది. ఎంసెట్లో 447మార్కులు సాధించి మహబూబాబాద్ గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. దీంతో కలశాల యాజమాన్యం బాలికలను శాలువాలతో సత్కరించారు. ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్‌లు దామరబోయిన నారాయణ రావు, భాస్కర్, మండల ప్రజలు, బాలికలను అభినందించారు.

## రైల్వే బ్రిడ్జ్ పనులు వేగవంతం చేయాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:**

ఫాతిమాలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్ఓ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో అనేక నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. 40 ఏండ్లుగా పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం చేశారని చెప్పారు. ప్రజల సౌకర్యం కోసం రాబోవు 40 ఏండ్ల కోసం ఆర్వో బ్రిడ్స్ నిర్మాణం చక చక పనులు సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్వోబి నిర్మాణం కోసం రూ.78 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఫాతిమా సర్కిల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ పనుల కోసం రూ.55లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రభుత్వ చీఫ్ వెంట హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య అధికారులున్నారు.

## రైతులకు న్యాయం చేస్తాం

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్తః**

ప్రభుత్వం అమలుచేసిన ఆర్వోఎఫ్‌ఆర్ చట్టం ప్రకారం 2005 సంవత్సరానికి ముందు పోడు భూములను సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలిచ్చి న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం మండలంలోని నడివాడ గ్రామ పంచాయితీ పరిధిలోని రంగసాయిపేట గ్రామంలో రైతులు సాగుచేసుకుంటున్న భూములను గిరిజన సంక్షేమ శాఖ, అటవీ శాఖాధికారులతో సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రతి కుటుంబానికి 10 ఎకరాలు సాగు చేసుకునేందుకు అవకాశం ఉందని, అందుకు పూర్తి ఆధారాలు సమర్పించాలని, వారసత్వంగా భూములు ఇచ్చిన తల్లిదండ్రులు, అత్తమామల వివరాలు ఇవ్వాలన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి వారం లోగా నివేదిక అందచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ అధికారి రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎర్రయ్య, ఎఫ్‌ఆర్వో జ్యోత్స్నదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహశీల్దార్ నాగభవాని, అటవీ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ తోట వీరేందర్, కార్యదర్శి సోమిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయవాది తాళ్ళూరి భాగ్యమ్మ మృతి



*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

మూటాపురం గ్రామంకు చెందిన అభ్యుదయవాది తాళ్ళూరి భాగ్యమ్మ (98) బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతురాలు భాగ్యమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని మమత హస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం మూటాపురం గ్రామంలోని స్వగృహం నందు భాగ్యమ్మ మృతదేహంను ప్రజల సందర్శనార్ధం ఉంచారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో దళాలకు సహకరించిన భాగ్యమ్మ అప్పటి నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సభ్యురాలుగా ఉన్నారు. మృతురాలు భాగ్యమ్మకు కుమార్తె ధనమ్మ, రంగయ్యల కుమారులైన బాగం హనుమంతరావు, బాగం హేమంతరావు, బాగం కిషన్‌రావులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు భాగ్యమ్మ విశేషంగా కృషి చేసారు. రెండు దశ్దాల క్రితమే ఖమ్మంలో ప్రత్యేకంగా ఒక గదిని అద్దెకు తీసుకుని మనవళ్ళకు అండగా ఉండి వారు ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడంతో పాటు అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. మనుమళ్ళు బాగం హనుమంతరావు ఎక్సైజ్‌శాఖలో సిఐగా పని చేస్తుండగా ఇంకొక మనుమడు బాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శిగా పని చేసి ప్రస్తుతం సిపిఐ జాతీయ సమితి రాష్ట్ర సభ్యులుగా, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా పని చేస్తున్నారు. బాగం హేమంతరావు యువజన, విద్యార్ధి ఉద్యమాల్లో కీలక భాద్యతలు నిర్వహించారు. మరొక మనుమడు బాగం కిషన్‌రావు వైద్య విద్యను అభ్యసించి ప్రస్తుతం మమత ఆసుపత్రి సూపరిండెంట్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఐఎంఎం జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్న కిషన్‌రావు వైద్య సాయం అందించడంలో ఉత్తముడిగా పేరొందారు. భాగ్యమ్మ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఐ, సిపిఎం, ప్రజాపంథా, టిఆర్ఎస్, టిడిపికి పార్టీలకు చెందిన పలువురు నాయకులు మృతురాలు భాగ్యమ్మ మృతదేహంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంభశివరావు, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల సిపిఐ కార్యదర్శులు పోటు ప్రసాదు, ఎస్‌కే.సాబీర్‌పాషా, సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, నాయకులు అశోక్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్, టిడిపి జిల్లా నాయకులు తాళ్ళూరి జీవన్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నలమల వెంకటేశ్వరరావు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాదు, ప్రముఖులు ఆర్టీసి వెంకటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు పారుపల్లి గోపి, డాక్టర్ వై.ప్రసాదు, సిపిఐ జిల్లా నాయకులు దండి సురేష్, జితేందరరెడ్డి, శింగు నర్సింహరావు, ఎస్‌కే జానిమియా, పోటు కళావతి, ఏపూరి లలితాదేవి, గోవిందరావు, కర్నాటి భానుప్రసాదు, తాటి వెంకటేశ్వరరావు, ఎంపిపి వజ్జా రమ్య, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. మూటాపురం గ్రామంలో ప్రజల సందర్శన అంతరం మృతురాలు భాగ్యమ్మ మృతదేహన్ని వైద్య పరీక్షల నిమిత్తం ఖమ్మం నగరంలోని మమత ఆసుపత్రికి అందచేసారు. అలాగే, భాగ్యమ్మ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పలువురు ప్రముఖులు మృతురాలి మనుమళ్ళు బాగం హనుమంతరావు, బాగం హేమంతరావు, బాగం కిషన్‌రావులకు ఫోన్ చేసి తమ ప్రగాఢ సంతాపంను తెలిపారు.

# యూనియన్ బ్యాంకులో చోరీకి యత్నించిన దుండగులు

## సంఘటన స్థలాన్ని పరిశీలన ఏసీపీ సీసీఎస్ సీఐ

*మధిర, నవంబర్ 3, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలోని యూనియన్ బ్యాంక్‌లో చోరీకి దుండగులు ప్రయత్నించిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. బ్యాంకు మేనేజర్ నాగుల్‌మీరా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.... బ్యాంకుకు సంబందించి వెనకవైపున తలుపులను తెరిచి గుర్తు తెలియని దుండగులు లోపలికి వచ్చేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. గురువారం ఉదయం బ్యాంకుకు వచ్చి చూడగా, ఈ విషయం అవగతం అయిందని... వెంటనే ఉన్నతాధికారులతో పాటు స్ధానిక పోలీసులకు సమాచారం అందించనట్లు తెలిపారు. తెరుచుకోకపోవడంతో ఇటువంటి ఆర్ధిక ఆస్తి నష్టం జరగలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు



నమోదు చేసుకున్న పట్టణ ఎస్సై సోమ సతీష్‌కుమార్ విషయాన్ని సీఐ వడ్డేపల్లి మురళి, వైరా ఏసీపీ రెహమాన్‌కు వివరించారు. జిల్లా సీపీ విష్ణు వారియర్‌కు విషయాన్ని వెల్లడించిన వైరా ఏసీపీ, సీపీ ఆదేశాల మేరకు క్లూస్ టీం డాగ్ స్క్వాడ్‌లను రంగంలో దింపారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని వైరా ఏసీపీ మధిర సీఐ, ఖమ్మం సీసీఎస్ సీఐ నవీన్, మధిర పట్టణ ఎస్సైలు సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ ఈ ప్రాంతంలో నింధితుల ఆచూకీ కోసం ఆధారాలు సేకరించే కర్యలు చేపట్టాయని తెలిపారు. బ్యాంకులో ఎటువంటి చోరీ జరగలేదని, అయినప్పటికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. మదఇర సర్కిల్ పరిధిలో మధిర పట్టణంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు చోరీ నియంత్రనకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని ఏసీపీ రెహమాన్ పేర్కొన్నారు. ప్రజలు వర్తక వ్యాపార వర్గాలు జాగరుకతతో ఉండాలని, ఇండ్లకు తాళం వేసి వెళ్ళే సందర్బంగా విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవడంతో పాటు ప్రత్యేక భద్రతకు అవసరమైన చర్యలు పెట్టడంతో పాటు స్ధానిక పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్ళాలని, అనుమానిత వ్యక్తులు నేర సంబంధ విషయాలకు సంబంధించి తెలిపిన ఏదైనా సమాచారాన్ని స్ధానిక పోలీసులకు అందించి సహకరించాలని ఆయన కోరారు.

## ఏఐటీసీసీ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ

*అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.*

ఆల్ ఇండియన్ ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్,జయశాలి చారిటబుల ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గత మూడురోజులుగా మండలకేంద్రంలోని దోసపాటి రంగారావు,భారతి కళ్యాణ మండపంలో జరగుతున్న మహాసభల సందర్భంగా,మండలంలో సేవలందిస్తున్న ఫాస్టర్లకు ఏఐటీసీసీ జాతీయ ఉపాధ్యక్షులు లాజరస్ చేతులమీదుగా బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటివారికి సహాయంచేసే మనసు ప్రతిఒక్కరూ కలిగి వుండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీసీసీ తెలంగాణ అధ్యక్షులు ఉపేందర్,ఉపాధ్యక్షులు రాంబాబు,భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రవి,ఉపాధ్యక్షులు మోహన్,జోషి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సుకి స్పందన

*వైరా,నవంబర్03,ప్రభాతవార్త:*

వైరాలో జరిగిన విదునయత్ వినియోగదారులు సదస్సుకు స్పందన వచ్చింది. విద్యుత్ వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వినియోగదారులు సమస్యల మీద ముఖ్యఅతిధిగా వచ్చిన డిఈఈ కృష్ణకు పలువురు వినతిపత్రం అందించారు. వినతిపత్రంలోని కొన్ని సమస్యలను డిఈ కృష్ణ సదస్సులోనే పరిష్కరించారు. మిగతా సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సదస్సులో వైరా డివిజన్ అధికారి కృష్ణ, వైరా ఏడిఏ రామకృష్ణ, వైరా సబ్‌డివిజన్ ఏఈలు, మధిర సబ్‌డివిజన్ ఏడిఈ అనురాధ, మధిర సబ్ డివిజన్ ఏఈలు, లైన్‌మెన్‌లు కృష్ణప్రసాద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పోడు సర్వేను పరిశీలించిన జెడ్పీ చైర్మన్ కోరం



*టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :*

రాష్ట్రంలో పోడు భూముల సర్వే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామ పంచాయతీలో స్ధానిక కమిటీ సభ్యులు నిర్వహించిన సర్వే కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వ అధికారులు, కమిటీ సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన వారందరికీ పట్టాలు అందేలా చూడాలని తెలిపారు. ఆయన వెంట కోయగూడెం సర్పంచి కోరం ఉమ, ఉప సర్పంచి నెల్లూరి పుష్పావతి, పంచాయతీ కార్యదర్శి వసంతరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సున్నం నాగేశ్, నూకల రమేష్, వడ్డే అంజయ్య, వడ్డె వెంకన్న, కంగల అనిల్, ఈసం శ్రీరాములు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం..విషాధంగా మారింది

*మణుగూరు క్రైమ్,నవంబర్ 03 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో పాలకుర్తి రాకేష్(32)అనే వ్యక్తి క్షణికావేశంలో గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు పివీ కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు జనరల్ మజ్దూర్ రాకేష్ కుటుంబ కలహాల నేపధ్యంలో క్షణికావేశంలో క్వార్టర్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్సై పురుషోత్తం సంఘటన స్ధలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేస్తునట్లు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత



*అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.*

మణుగూరు నుండి అశ్వాపురం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న క్వింటా రేషన్ బియ్యాన్ని గురువారం సాయంత్రం ఎస్సై సముద్రాల జితేందర్ పట్టుకున్నారు.బియ య్యం అక్రమంగా తరలిస్తున్న మణుగూరుకు చెందిన చిట్యాల అశోక్‌పై కేసు నమోదుచేసి,ఆటోను సీజ్‌చేసి,బియ్యాన్ని సివిల్ సప్లై డిప్యూటి తహశీల్దార్ సుంకరి శ్రీనివాస్‌కు అప్పగించారు.

## ట్రాన్స్‌ఫార్మంలోని కాపర్ వైర్ చోరీ

*ముదిగొండ,నవంబర్ 3, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఎడవల్లి గ్రామంలో సాగర్ కాల్వ సమీపంలో రైతులు ఉపయోగించే ట్రాన్స్‌ఫార్మంలోని కాపర్ వైర్‌ను దుండగులు దొంగలించారు. ఈ ఘటనపై ముదిగొండ ఏఈ శ్రీనివాస్ ఘటన స్ధలాన్ని పరిశీలించి రైతుల నుండి వివరాలు సేకరించి ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసామని తెలిపారు.

# ఏఐటీయూసీ ఆవిర్బావ దినోత్సవం

**ములకలపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** భారత కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920 అక్టోబర్ 31న ఆవిర్బావం చెంది 103ఏళ్ళు కల్గిన ఏకైక ఘనమైన పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దక్కిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. ములకలపల్లి, రాజుపేట, పూసుగూడెం, జగన్నాధపురంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...కార్మికవర్గ అభివృద్ధి కోసం అనేక చట్టాలు 44 లేబర్ కోడ్‌లు సాధించి, కార్మిక ఉద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందని లాలలజపతిరాయ్, జవహార్‌లాల్ నెహ్రూ, వీవీ గిరి, ఇంద్రజిత్ గుప్త లాంటి ఉద్దంతులు ఏఐటీయూసీకి నాయకులుగా ఉన్నారని అన్నారు. పోరాటాల ద్వారా పరిశ్రమలు, బ్యాంక్స్ , జాతీయ కరణ చెయ్యగా 70ఏళ్ళు కాపాడిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడి దారులకు అమ్మకాలు చేస్తున్నరని విమర్శలు చేశారు.




# కార్తీకగురువారం సందర్భంగా సాయినాధుని మందిరంలో ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

సాయి మందిరంలో కార్తీక అన్న సమారాధన జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీసాయినాధుని మందిరంలో కార్తీకమాసం రెండవ గురువారం పురస్కరించుకొని బాబా వారికి పాలతో అభిషేకం చేసారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణ అభరణాలు ధరింపజేశారు. అష్టోత్తర నామార్చన చేశారు. కార్తీక మాసం గురువారం సందర్భంగా బాబా వారి సన్నిది, పూల అలంకరణ చేశారు. కురిచేటి పాండురంగారావు



జ్ఞాపకార్థం సతీమణి రాజకుమారి, కుటుంబ సభ్యులు అన్నదానం జరిపించారు. అన్నదానం దాత కురిచేటి శ్రీనివాసరావు దంపతులను కోశాధికారి కుంచాల రమేష్ శాలువాతో సత్కరించారు. అన్నదానంలో అయ్యప్ప స్వాములు, భక్తులు 2500 మంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సతీష్, కురిచేటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్య మహిళకు ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చలిగంజి అనసూయ అనే మహిళకు యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.2వేలు విలువ చేసే పండ్లు, నగదును గురువారం అందించారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న ఆ మహిళ ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతుంది. ఇది గుర్తించిన ట్రస్ట్ ప్రతినిధులు ఆ మహిళకు చేయూతనిచ్చారు. యలమంచి శ్రీనుబాబు, యలమంచి వంశీకృష్ణ, స్థానిక సర్పంచ్ మడి రాజేష్, మద్రి నర్సింహారావు, భైరెడ్డి సతీష్, శ్రీనాధులు, దల్లి వేణుబాబు, కర్రి రవీంద్రకుమార్, యడ్ల శంకర్, బాబురావు, రాంబాబు, సోందె ఆదిలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆదివాసీ రైతులకు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వాలి

**-తహసిల్దార్ కార్యాలయంలో**

**60 కుటుంబాలు వినతి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న పైడిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ రైతులకు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైడిగూడెం గ్రామరైతులతో కలిసి దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత 90 సంవత్సరాలుగా పైడిగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలకు చెందిన రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అట్టి



భూములపై ప్రభుత్వం సర్వే చేసి వారికి అసైన్మెంట్ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన రైతాంగం ఆ భూమినే నమ్ముకుని తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారని, వారికి ఆధారం కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ ప్రతాప్‌కు అందించారు.

# ఆశ్రమ పాఠశాలలో డైలీవేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి -టిపిటిఎఫ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల 20వ తారీఖు నుండి ధర్నా డైలీవేజ్ వర్కర్స్ ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలను టిపిటిఎఫ్ బృందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మె శిభిరం వద్ద డైలీవేజ్ వర్కర్లతో మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ లలో సరిపడా వర్కర్స్ లేక డైలీవేజ్ వర్కర్ల మాత్రమే విద్యార్థులకు వండిపెడుతూ పాఠశాలలను, టాయిలెట్స్ లను, బాత్‌రూంలను శుభ్రం చేస్తూ వెట్టిచాకిరి చేస్తున్నారని వారు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వారి శ్రమకు తగ్గ ఫలితాన్ని అందించాలని వారందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు కే.జోగారావు, ప్రధాన కార్యదర్శి బి.రవి, జిల్లా కౌన్సిలర్ బి.క్రాంతికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నాగినేనిప్రోలురెడ్డిపాలెం బిఆర్ఎస్ గ్రామయువజన కమిటీ ఎన్నిక

**-యువజన కమిటీ అధ్యక్షుడిగా**

**సానికొమ్ము రామచంద్రారెడ్డి**

**-ప్రధాన కార్యదర్శిగా అనివీడి**

**రోహిత్‌చౌదరి ఎన్నిక**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపమాడ్ మండలం యువజన ప్రధాన కార్యదర్శి ఎడమకంటి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, మండల అబ్జర్వర్ హర్షనాయకుడు ఆధ్వర్యంలో జరిగిన యువజన కమిటీ సమావేశంలో సానికొమ్ము రామచంద్రారెడ్డిని గ్రామయువజన కమిటీ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా అవినీడి రోహిత్‌చౌదరి, సెక్రటరిగా చెంచలపు శ్రీకాంత్,



ఐదుగురు వైస్ ప్రెసిడెంట్లుగా బాధావత్ శంకర్, బొంత కిషోర్, ముదిగొండ సాయికిరణ, ఉప్పరపల్లి మోహన్, దేవంగి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరి బానోత్ విజయ్, పోతినేని చందు, కొండపల్లి రాకేష్, మద్దిబోయిన కార్తీక్, గోడేటి సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా కందికొండారెడ్డి, కాటం శ్రీనివాస్‌రెడ్డి, సోమునవనీత్‌రెడ్డి, తూర్పాక శ్యామ్, అడ్వైజరీ కమిటీగా ఎడమకంటి మణికంఠరెడ్డి, బానోత్ భాస్కర్, దారా దినేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మండల యువజన విభాగం ఇంచార్జ్ హర్షనాయుడు, మండల యువజన అధ్యక్షులు గోనెల నాని ఆధ్వర్యంలో మండల యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్‌లు బోనం నాగిరెడ్డి, ఖాదర్, మండల యువనాయకులు సారెడ్డి అశోక్‌రెడ్డి, సారపాకటౌన్ యూత్ ప్రెసిడెంట్ లక్ష్మీచైతన్యరెడ్డిలు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, రైతు సమన్వయ మండల అధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మొండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కాటం వెంకటరామిరెడ్డి, గ్రామపెద్దల ఆధ్వర్యంలో యువత అదిక సంఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# దినసరి ఉద్యోగుల దీక్షకు బీజేపీ మద్దతు

పాల్వంచ టౌన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని ఆశ్రమ పాఠశాల ఎదురుగా గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టళ్ల దినసరి ఉద్యోగుల సంఘం చేస్తున్న దీక్షకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కనీసం వీరికి ఉద్యోగ భద్రత, బీమా కూడా లేదని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానుపురి ప్రభాకర్, కొంగ ఉమ, గందం ప్రసాద్ గౌడ్, సురేష్, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుల ఎంపిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో నవంబర్ 21,22 తేదీలలో సీపీయం అనుబంధం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభలకు ఆహ్వానం సంఘం అధ్యక్షుల ఎంపిక గురువారం జరిగింది. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఉన్న యలమంచి సీతారామయ్య భవన్‌లో గురువారం జిల్లా మహాసభల సన్నాహాక సమావేశం మర్మం చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఈ ఎంపికలు చేశారు. జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం గౌరవఅధ్యక్షులుగా మాజీ ఎంపీ మిడియం బాబురావు, అధ్యక్షుడుగా




మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్‌లను ఎంపిక చేశారు. యలమంచి సీతారామయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో మట్టా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, రేపాకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ .. జిల్లా మూడవ మహాసభలు 21,22 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఈ మహాసభల ఆహ్వాన సంఘాలను నియామించారు. ఆహ్వానసంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ మిడియం బాబురావు, డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా మర్మం చంద్రయ్య, కోశాధికారిగా కారం పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎంపీటీసీ యలమంచి వంశీ, సర్పంచ్‌లు సరియం రాజమ్మ, పూనెం కనకదుర్గ, మిడియం జయ, సోయం పార్వతి, రాజేశ్వరి, కోడాలి లోకేష్, బొల్లి సత్యనారాయణ, ఎం.డి.భేగ్, సాంబశివరావు, యలమంచి శ్రీనుబాబు లను ఎంపిక చేశారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడిన వ్యక్తి సత్యం: నున్నా



**చింతకాని, నవంబర్ 3, ప్రభాతవార్త :** మిడిదొడ్ల సత్యం ఆదర్శ కమ్యూనిస్టు అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గురువారం పేర్కొన్నారు. పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు మడిదొడ్ల సత్యం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అద్యక్షతన జరిగిన సభలో నున్నా మాట్లాడుతూ.... పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సత్యం విశేష కృషి గ్రామ ప్రజల మన్ననలను అందుకున్నాడన్నారు. పార్టీ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమన్నారు. నేటి యువత సత్యంని స్పూర్తిగా తీసుకుని పీడిత వర్గాల ప్రజల కోసం బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీని ముందుకు తీసుకెళ్ళారని గుర్తు చేశారు. గ్రామంలో పార్టీ పెరుగుదలకు చేసిన కృషి ఏనలేనిదన్నారు. ఎర్రజెండా ఎత్తుకొని చివరి వరకు పోరాడారని చెప్పారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్య విలువకు పాతరేసి మనువాద విధానాలు అవలంబిస్తూ పాలన సాగిస్తోందని విమర్శించారు. ప్రధాని మోడీ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్వ చేసి కార్పోరేట్‌లకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని అన్నారు. దేశంలో ఉన్న సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు మోడీ దోచి పెడుతున్నారని ఆరోపించారు. మతోన్మాద రాజకీయాలు చేసూనత దేశ ప్రజల మధ్య ఘర్షణ లేపి రాజకీయ పబ్బం గడపాలని బీజేపీ ఆలోచిస్తుందని విమర్శించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడు తూ.... ఆయన అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. సత్యంతో తనకున్న అనుబంధాన్ని గురునత చేసుకున్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి పార్టీ నిర్మాణంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశాడని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడానికి స్దానిక నాయకులు కార్యాచరణ సిద్దం చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు సత్యం ఆశవాలను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్స వాయి జానకిరాములు, తోటకూర వెంకటనర్స య్య, గడ్డం రమణ, కాటబత్తిన వీరబాబు, బల్లి వీరయ్య, ఆలస్యం రవి, మునికుంట్ల సుబ్బారావు, టీఆర్ఎస్ నాయకులు మాదేపూడి కృష్ణయ్య, సీపీఐ నాయకులు తాళ్లూరి యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లలు పంపిణీ



**చింతకాని, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండల పరిధిలో పలు గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా మంజూరైన చేప పిల్లలను గురువారం మత్స్యశాఖ సభ్యులకు అందజేయడం జరిగిందని ఎంపీడీవో తేలూరి శ్రీనివాసరావు తెలిపారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... ప్రతి గ్రామ పంచాయితీలో ఉన్నటువంటి కుంటలు, చెరువులలో ఉచితంగా ప్రభుత్వం అందించినటువంటి 3రకాల చేప పిల్లలను సుమారు 1లక్ష 20వేలు చేపలను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి గ్రామంలో ఉన్న మత్స్యకారులు ఉపయోగించుకొని వాటికి కావాల్సిన ఆహారాన్ని అందిసూనత వాటిపై వచ్చే అధిక లాభాలు పొందాలని తెలిపారు. ఈ చేప పిల్లలను మరి చిన్న సైజులో కాకుండా మీడియం సైజులో ఎంపిక చేసి మత్స్యకారులకు అందజేసామన్నారు. మరీ చిన్న సైజులో ఉన్న చేప పిల్లలను తీసుకుంటే చెరువులో పోసిన వెంటనే కప్పలకు మేతవేసినట్లుగా ఉంటుందని పెద్ద సైజు ఎంచుకొని వాటిని మాత్రమే మత్స్యకారులకు ఇచ్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జడ్పీటీసీ సభ్యులు తిరుపతికిషోర్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు కొండపల్లి అనిల్‌కుమార్, చెవుల మహేష్, సర్పంచులు కోరిపల్లి సునీత, నారపోగు కొండలరావు, సుభద్ర, గురజాల ఝాన్సీ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ సేవలపై అవగాహన అలవర్చుకోవాలి





**కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:** బాలల సంరక్షణ సేవలపై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలని సర్పంచ్‌లు కోడెం సులోచన, జర్పుల భగవాన్, ప్రధానోపాధ్యాయులు వి.శ్యాంసుందర్, పంచాయితీ కార్యదర్శులు రమేష్, రవి, జిల్లా బాలల పరిరక్షణ కార్యాలయానికి చెందిన అవుట్ రీచ్ వర్కర్ ఎండి లాల్‌బి కోరారు. కామేపల్లి మండలం ఊట్కూరు, జోగ్గూడెం గ్రామాలలో గురువారం బాలల సంరక్షణ సేవలపై గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. బాలల హక్కులను పరిరక్షించడంతో పాటు, బాలల సంరక్షణ, ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని అన్నారు. గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలు బాధ్యతగా ఈ విషయంలో వ్యవహరించాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థను నియంత్రించాలని అన్నారు. జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సోమయ్యచారి, ఏఎన్ఎం ఎస్.రమాదేవి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పుట్టకోటలో వందల ఎకరాల

# భూములు కబ్జా దారుల చేతిలోకి

**మామునూర్ నవంబర్ 3ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా తిమ్మాపూర్ మామునూర్ సింగారం ప్రాతంలోని పుట్టకోటలో భూములను సిపిఎం పార్టీ బృందం సందర్శంచడం జరిగింది. కాకతీయుల కాలం నాటి పుట్టకోట సుమారు 18 వందల ఎకరాల కోట ఉండాలి కానీ 18 ఎకరాలు కూడా కనబడుటలేదన్నారు. కోట అంతా కబ్జా అవుతుంటే పురావాస్తు శాఖ అదికారులు నిమ్మకు నీరెత్తున్నట్లు గా వ్యవహరిస్తున్నారు. భూములన్ని దర్జాగా కబ్జాదారుల పాలవుతుంటే ఈ శాఖ నిద్రపోతుందా అని ప్రశ్నించారు. ఈ పుట్టకోట భూమి అంత పురావస్తు శాఖ కింద సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలో ఉండాలి. కాకతీయ కాలం నాటి ఆనవాళ్ళ భవిష్యత్ తరాలకు కోట రూపాన్ని కూడా చూపించకుండా అందాకారంలోకి నేట్టేసే పద్ధతి వుంది. రియల్ ఎస్టేట్ పెరిడి కోటను కూడా ధ్వంసం, చేసి అమ్మేస్తున్న పరిస్థితి కనబడుతుంది అన్నారు. అందుకే పురావాస్తు శాఖ పరిధిలో ఉండవలసిన ఈకోట అనవాళ్ళని గుర్తించి ప్రభుత్వం పురావస్తుశాఖ వాళ్ళు ఈ కోటకు సంబంధించిన హద్దులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూములను కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకోకపోతే ప్రజలందరి సమీకరించి పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో పోరాటన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగాశాయిపేట ఏరియా కమిటి సభ్యులు గణేపాక ఓదెలు, ఎం ప్రత్యూష, డి సాంబమూర్తి, ఎస్ దాసు, కెబాబు, ఎస్ సురేష్, ఎస్ మల్లమ్మ, సీపీఎన నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, ఉసిల్ల కుమార్, సింగారం ప్రకాష్ కొత్తూరు అనిల్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు తదితరులు పాల్గొన్నారు.




## టీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ

### జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు



**మధిర, నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వంలో రహదారుల నిర్మాణానికి మహర్దశ కలిగిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం పేర్కొన్నారు. మడుపల్లి నుండి మోటమర్రి గ్రామాల మధ్య రూ. 2కోట్ల 89లక్షలు వ్యయంతో మడుపల్లి నుండి మోటమర్రి రోడ్డుకు నిర్వహిసునతన్న మరమ్మత్తుల పనులను స్దానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. మడుపల్లి నుండి మోటమర్రి మధ్య వయా బయ్యారం బీటీ రోడ్డు మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, భవనాల శాఖ నుండి రూ. 2కోట్ల 8లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. అక్కడ ఉన్న అధికారులను రోడ్డు పనులు గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరితగతిన పూరినత చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ఆకస్మికంగా తనిఖీ



**ముదిగొండ, నవంబర్ 3, ప్రభాతవార్త :** జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని విద్యా చందన ముదిగొండ మండలంలో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు చెందిన రెవిన్యూ శాఖ వారిచే ఇవ్వబడిన స్దలాలను, క్షేత్రస్దాయిలో పనిని చేయుటకు వీలుపడక ఆగిపోయిన స్దలాలను లక్ష్మీపురం, చిరుమరి, ఖానాపురం, పండిరేగిపల్లి, కమలాపురం గ్రామ పంచాయితీలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీ డి శ్రీనివాసులు, ఏంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సూర్యనారాయణ, ఆయా పంచాయితీ సర్పంచ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఈటలపై దాడి

**సంగెం నవంబర్ 3, ప్రభాతవార్త** మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలాగో ఓడిపోతామని, ఓటమి భయంతోనే బీజేపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని సంగెం మండల బీజేపి పార్టీ అధ్యక్షులు బుట్టి కుమారస్వామి అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై దాడి జరిగిన సంఘటనపై గురువారం బీజేపి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. మునుగోడు ఉప ఎన్నిల్లో టీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడం ఖాయమని హుజురాబాద్‌లో జరిగిన ఓటమి ఘటనే టీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ తగలక తప్పదని ఈ దెబ్బతో రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్టంలో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ ఖేల్ ఖతం, దుకాణం బంద్ అవుతుందని ఇక కారు ఇనుప త్రుక్కుకు అమ్ముకోవాల్సి ందేనని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ రహమతుల్లా మండల సోషల్ మీడియా కన్వీనర్ రంగరాజుకృష్ణా పటేల్ తక్కళ్లపల్లి వెంకటేశ్వర్‌రావు, ఎన్ సమ్మిరెడ్డి, బి. వీరస్వామి, సురేందర్, ఉపాధ్యక్షుడు బీ. కోటేశ్వర్ రావు, ఎ భూక్య వెంకన్న పాల్గొన్నారు.




# రహదారుల వెంట వ్యర్థాలను తొలగించాలి: కలెక్టర్

కొత్తగూడెం, నవంబర్ 3 - (ప్రభాతవార్త):
రహదారుల వెంట వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయించాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పల్లె ప్రగతి కార్యక్రమాలపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రహదారుల వెంబడి వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు వేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులకు పెద్ద ఎత్తున కూలీలు హాజరయ్యే విధంగా చేపట్టాలని, టీఏలకు లక్ష్యాన్ని నిర్దేశించాలన్నారు. వంటకల్లాలు నిర్మాణానికి మంజూరు చేసిన అడ్వాన్స్ నిధులు తిరిగి చెల్లించాలని ఎంపీడీవోలను ఆదేశించారు.



పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు పంచాయతీ కార్యదర్శులు ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయిలో హాజరయ్యేలా చూడాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో మధుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

# బొగ్గుగనుల కాంట్రాక్టీకరణకు ప్రభుత్వం, టీబీజీకేఎస్ మొసలి కన్నీరు

**- బీఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్**

కొత్తగూడెం, నవంబర్ 3 - (ప్రభాతవార్త):
సింగరేణిలో బొగ్గు గనుల ప్రైవేటీకరణకు, కాంట్రాక్టీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాం, టీబీజీకేఎస్ గుర్తింపు హోదా పోయాక మొసలికన్నీరు కారుస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో ఎవరు ఉన్న బీఎంఎస్ కార్మిక పక్షపాతిగా నిలుస్తుందని జాతీయ కార్యదర్శి మాధవ్ నాయక్ అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే5లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17న జరిగే ఢిల్లీ పార్లమెంట్ భవనం ఎదుట ఒకరోజు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కాంట్రాక్టీకరణ



11వ వేతన ఒప్పందం త్వరితగతిన పూర్తి చేయాలని మొత్తం ఎనిమిది డిమాండ్లతో ఈ ధర్నా జరగబోతుందని అన్నారు. పిట్ సెక్రటరీ గందం సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొగిలిపాక రవి, సంగం చందర్, ఊట్ల గణేష్, భీమా, రాజమౌళి పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ములకలపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త) :



ములకలపల్లి జిల్లా ప్రాథమికోన్నత, పొగళ్లపల్లి, రాజుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అందించిన నోటు పుస్తకాలు ఎంఈవో రామ్మూర్తి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాలలకు వీటిని అందించిన సంస్థ బాధ్యులను అభినందించారు. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలల ఎస్ఎంసీ ఛైర్మన్లు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మా భూములకు రక్షణ కల్పించాలి

**-బాధిత రైతుల మొర**

ములకలపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త) :



మా భూములకు రక్షణ కల్పించాలని మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు అధికారులను వేడుకున్నారు. గురువారం మండల కేంద్రమైన ములకలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనెంబరు 241/1/2,241/1/3/4 లో సుమారు 40 ఎకరాల వ్యవసాయ భూమి తమకు వారసత్వంగా వచ్చిందని, ఆ భూమికి సంబంధించి ఏజెన్సీ యాక్ట్‌కు ముందునుంచే రికార్డులన్నీ తమపేరు మీదనే ఉన్నాయని, అయినప్పటికీ అక్రమంగా తమ భూముల్లో చొరబడి గుడిసెలు వేశారని ఆరోపించారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లడంతో అనుకూలంగా తీర్పువచ్చిందని, పోలీసులు రక్షణ కల్పించాలని కోర్టు సైతం ఆదేశించిందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో షబ్బీర్ అహ్మద్, హఫీజ్ హహ్మద్, షకీల్ అహ్మద్, రఫీ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## ప్రమాదభీమాపై అవగాహన

కొత్తగూడెం, నవంబర్ 3 - (ప్రభాతవార్త):
యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యక్తిగత ప్రమాదబీమా సంవత్సరానికి ప్రమియం రూ.312 కడితే రూ.30 లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని బ్యాంకు మేనేజర్ రాములు అన్నారు. సింగరేణి ఏరియా జీఎం జక్కం రమేష్ మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడుతూ... సింగరేణియులందరికీ యాజమాన్యం, యూనియన్ బ్యాంకుల ద్వారా రూ.40 లక్షల ప్రమాద బీమా క్లెమ్ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, తక్కువ అమౌంట్‌తో రూ.30 లక్షలు ఇవ్వడం అనేది మంచి పరిణామంగా భావిస్తూ బ్యాంకు అకౌంట్ ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని బ్యాంకు మేనేజర్ రాములు చెప్పారు.




## క్రమబద్ధీకరణ సమయం పొడిగించాలని వినతి

పాల్వంచ టౌన్, నవంబర్ 3 - (ప్రభాతవార్త):
ప్రభుత్వం జీవో నంబర్ 14, 58, 59 ప్రకారం ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ సమయం పొడిగించాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆరుద్ర సత్యనారాయణ కోరారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల మేలు కోసం ఒక మంచి ఆలోచనతో 18-12-2017న పీవోటీ చట్టం సవరణ చేయడమైంది, అంతేకాకుండా జీవోనంబర్ 14 జారీ చేసి మరో జీవో8 నంబర్ 58, 59 ద్వారా ప్రభుత్వ భూముల్లో అభ్యంతరం లేని భూముల్లో అక్రమంగా ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్న వారి కోసం ఈ ఇండ్లపై వారికి హక్కు కల్పించాలని అన్నారు. ఈ క్రమబద్ధీకరణ సమయం మరికొంత పొడిగింపు పత్రిక ప్రకటనల ద్వారా గ్రామసభల ద్వారా ప్రచారం జరిపించి పాల్వంచ పట్టణ ప్రజలు నివసించే ఇండ్లను క్రమబద్ధీకరించి వారికి చట్ట ప్రకారం జీవించే అవకాశం కల్పించాలన్నారు.

## మనసున్న మారాజు ఎమ్మెల్యే వనమా

పాల్వంచ టౌన, నవంబర్ 3 - (ప్రభాతవార్త):
తన పుట్టినరోజు వేడుకల్లో స్టేజి కూలిన ఘటనలో గాయపడిన మేకప్ ఆర్టిస్టు గోవర్ధన్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పరామర్శించారు. పాల్వంచ గాంధీనగర్‌లోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందించారు. దళితబంధు కింద రూ.10 లక్షలు అందేలా గోవర్ధన్ కుటుం బాన్ని ఆదుకుంటామన్నారు. ఆయన వెంట బత్తుల మధుచంద్, కొత్తపల్లిలన సోమయ్య, సంతోష్‌రెడ్డి, రమేష్, అన్వేష్, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.



# సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ములకలపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త) :
ఈనెల 16, 17 తేదీల్లో భద్రాచలంలో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ బీసీడబ్ల్యు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఒరుగంటి శ్రీను, చిన్న పుల్లారావులు గురువారం పిలుపునిచ్చారు. ములకలపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరలతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు చట్టాన్ని పకడ్బందీగా



అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని నామ మాత్రంగా ఖర్చుచేస్తుందని, ప్రభుత్వం ప్రకటించిన మోటారుసైకిల్ కార్మికులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రమాద బీమా రూ.10లక్షలు పెంచాలని, లేబర్‌కార్డు ద్వారా రూ.5వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రు నాగరాజు, బీడబ్ల్యుఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పిన్‌కేర్ సంస్థ ఎదుట బాధితుల ఆందోళన



చుంచుపల్లి, నవంబర్ 3 - ప్రభాతవార్త:

మండలంలోని బాబూక్యాంప్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిన్‌కేర్ సంస్థ ఆఫీస్ ముందు బుధవారం బాధితులు ఆందోళన చేపట్టారు. ఇందుకు సంబంధించిన బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... పిన్‌కేర్‌లో మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న వ్యక్తి, మరొక ఉద్యోగి కలిసి ఇల్లెందు ప్రాంతంలో కల మధ్య తరగతి మహిళలకు లోన్ ఇప్పిస్తామని ఆశ చూపారు. ఈ క్రమంలో ఎల్ఐసీలో పాలసీలు చేస్తూ అనుభవం ఉన్న ఒక మహిళ వీరికి పరిచయం ఏర్పడింది. ఈ మహిళ ద్వారా అనేక మంది మహిళలను లోన్ ఇప్పిస్తామని, వారి వద్దనుంచి కంపెనీ రూల్స్‌కు విరుద్దంగా వారి వద్ద నుంచి మనిషికి రూ.వెయ్యి చొప్పున తీసుకొని చెరో రూ.500 చొప్పున పంచుకున్నారని, వారిని నమ్మి మోసపోయామని బాధితులు తెలిపారు. నెలలు గడుస్తున్నా అప్పటికీ లోన్స్ మంజూరు కాకపోవడంతో బాధితులు నేరుగా ఇల్లెందు నుంచి వచ్చి ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగారు. బాధితులను ప్రభాతవార్త ప్రశ్నించగా.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. గత రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఆందోళన చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఆందోళన ఉధృతం చేస్తున్న క్రమంలో సంస్థకు విరుద్దంగా పనిచేసిన మేనేజర్‌తో పాటు ఉద్యోగిని తొలగించామని సంస్థ ఆర్ఎం పేర్కొన్నారు. అయితే సంస్థలో ఉద్యోగం చేస్తూ మమ్మల్ని మోసగించారని, సంస్థ నుంచి వారిని తొలగించాలని సంస్థ పూర్తి బాధ్యత వహించాలని బాధితులు పేర్కొన్నారు. కావున తమకు న్యాయం చేయాలని పిన్‌కేర్ సంస్థలో ఉద్యోగులతో పాటు దళారిని నమ్మి మోసపోయామని న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ బాధితులు చెప్పడంతో సదరు అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఆందోళన చేస్తున్న బాధితులకు శాంతి చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం రాలేదు. ఇన్‌కేర్ సంస్థకు చెందిన ఆర్ఎం కలుగజేసుకొని బాధితులతో సంప్రదింపులు జరిపి మీరు తిరిగి ధరఖాస్తులు చేసుకోవాలని, మేము పై అధికారులతో మాట్లాడి లోన్ మంజూరయ్యేలా ప్రయత్నం చేస్తామని దీనికి కొంత సమయంకావాలని బాధితులను కోరారు.




## అఖిలభారత ఎస్ఎఫ్ఐ 17వ మహాసభలు జయప్రదం చేయండి

చంద్రుగొండ, నవంబర్ 3 - ప్రభాతవార్త:



అఖిలభారత 17వ ఎస్ఎఫ్ఐ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అద్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని సూర్య డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనర మాట్లాడారు. ఈ మహాసభల ద్వారా కేంద్ర రాష్ట్రాల్లో విద్యారంగంపై చర్చ జరుగుతుందని, ఈ మహాసభలు విద్యారంగానికి అత్యంత కీలకమని అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం తక్షణమే రద్దు చేయాలని అన్నారు. విద్యను ప్రైవేటీకరణ కసాయికరణ వ్యాపారీకరణ చేయడం కోసమే నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, వెంకటేష్; సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమికులు కూరాశ్రీధర్

### - నాల్గవరోజు మొక్కలు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 3 - ప్రభాతవార్త:



ప్రకృతి ప్రేమికుడు, పర్యావరణ శ్రామికుడు కూరాశ్రీధర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ పేరుతో ఆయన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ప్రతీ ఒక్కరూ పర్యావరణ ఫరిరక్షణలో భాగంగా అందరూ భాగస్వాములు కావాలని, ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన ఇంటింటికీ తిరుగుతూ తనవంతుగా మొక్కలను అందిసు _న్నారు. తన సొంత ఖర్చులతో గత పది సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. కార్తీక మాసం పురస్కరించుకొని ఉసిరి మొక్కలు, షో ఫ్లవర్స్ మొక్కలు, గానుగ, వేప, నేరేడు, మందారం, మొక్కలు పంచడం జరుగుతుంది. ఇంకా ఎవరికైనా మొక్కలు కావాలంటే లక్ష్మీదేవిపల్లిలోని తన షాపు వద్ద ఇస్తామని ఆయన తెలిపారు. అజీం, గాయత్రి, భాస్కర్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## సాయిరాం రైస్ మిల్లులో సివిల్‌సప్లై అధికారులతనిఖీ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 3 - ప్రభాతవార్త:

మండలంలోని హర్యాతండా పంచాయతీలో ఉన్న సాయిరాం రైస్ మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. దీంతో సివిల్ సప్లై అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. రైస్ మిల్లును తనిఖీ చేయగా రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 42 మంది రైతులకు సంబంధించిన ప్లాస్టిక్ బస్తాల్లో ధాన్యం గుర్తించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై దారులపై దాడులు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## పేద విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ



చుంచుపల్లి, నవంబర్ 3 - ప్రభాతవార్త:

వరల్డ్ వన్ యునైటెడ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులను అందించారు. స్కూల్ పిల్లలకు డ్రెస్‌కోడ్ అనేది మనోస్థైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, మంచిగా చదువుకొని గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. హెచ్ఎం లక్ష్మీ, పీఈటీ నాగేశ్వరరావు, జాన్, చంద్రగిరి అంజి, ప్రభాకర్, పాల్గొన్నారు.

## చిన్నారి రిత్విక్ హార్ట్ సర్జరీకి అండగా జీఎస్ఆర్ ట్రస్టు

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 3 - ప్రభాతవార్త:

మండలంలోని రేగళ్ల గ్రామానికి చెందిన మూడున్నరేళ్ల బాలుడు కోళ్ల రిత్విక్ హార్ట్ సర్జరీకి డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు బాసటగా నిలిచింది. రేగళ్ల గ్రామానికి చెందిన కోళ్ల నవీన్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పేద కుటుంబానికి చెందిన నవీన్ కొడుకు రిత్విక్ ఏడాది కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు సాయం చేసేందుకు ముందు కొచ్చారు., హైదరా బాద్‌లోని కార్పోరేట్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి పూర్తి ఆరోగ్యంతో రిత్విక్ డిశ్చార్జ్ అయినట్లు తెలిపారు.



## హైకోర్టు తీర్పును ధిక్కరిస్తున్న విద్యుత్ అధికారులు

పాల్వంచ, నవంబర్ 3 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును విద్యుత్ అధికారులు ధిక్కరిస్తున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాల్వంచ పట్టణంలోని 817/1 ప్రభుత్వ భూమిలో 12 సంవత్సరాల క్రితం సుమారు 300 కుటుంబాల వారు తెలంగాణనగర్ పేరుతో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, కానీ ఈ కాలనీ వేసుకున్న స్థలం ప్రభుత్వందీ అని 2012 జనవరిలో స్థానిక తహసీల్దార్ కేసు పెట్టారు. ఆ తరువాత తెలంగాణ నగర్ స్థలం నాది అని పాల్వంచకు చెందిన ఒక వ్యక్తి జిల్లా కోర్టులో కేసు పెట్టారు. అయితే తెలంగాణ నగర్ వాసులు ఇచ్చిన ఫిర్యాదుపై హైకోర్టు స్పందించింది. వెంటనే తెలంగాణ నగర్‌వాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, వెంటనే తమకు సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రశాంత్, లక్ష్మణ్, ఉమ, రమణ, మిర్యాల రాధ, అజ్మీరా రాము, జలీల్ పాల్గొన్నారు.



## మోహన్, సేవ కుటుంబాలను పరామర్శించిన కూనంనేని

సుజాతనగర్, నవంబర్ 3 - ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన సుజాతనగర్ మండలం జామ్లాతండా గ్రామస్తులు బోడ మోహన్, బానోత్ సేవ కటుంబాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు పరామిర్శంచారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం, సానుభూతతి తెలిపారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వై.శ్రీనివాసరెడ్డి, భూక్యా దస్రు, కోమారి హనుమంతరావు, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, ధర్మారావు, భాస్కర్, కొమారి కృష్ణ, బానోత్ హాతీరాం, భాగం మోహన్‌రావు, ఎర్రం రాజు, పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**-త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**ఖమ్మం,నవంబర్ 3 ప్రభాతవార్త:**

సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచి భవనాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని గదుల ఫ్లోరింగ్ పనులు పూర్తి అయినట్లు, విద్యుత్ పనులు చివరి దశలో ఉన్నట్లు ఆయన అన్నారు. తలుపులు, కిటికీల ఏర్పాట్లలో వేగం పెంచాలన్నారు. భవనం



వెలుపల లెవలింగ్ పనులు జరుగుతున్నట్లు, ఆర్చ్‌కు పెయింటింగ్,ఫినిషింగ్ పనులు కావాల్సి ఉందన్నారు. నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. సబ్ స్టేషన పనులు త్వరితగతిన పూర్తి చేసి, విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంప్, సెప్టిక్ ట్యాంక్ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. లిఫ్ట్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆమోదిత కార్యాచరణ మేరకు ప్లాంటేషన్,గ్రీనరీ పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ భవనం వెలుపల, లోపల తిరిగి విద్యుత్ పనులు, ఏసీ,డ్రైనేజీ,నీటి సరఫరా, పార్కింగ్ టైల్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్ధ విక్రమ్ సింగ్, ఆర్అండ్‌బి ఇఇ శ్యామ్ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్,మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వాణిశ్రీ, ఆర్అండ్‌బి ఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో సౌకర్యాలకు నివేదికలు అందించాలి : కలెక్టర్

**కొత్తగూడెం, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పనకు నివేదికలు అందించాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. గురువారం ఢిల్లీ నుంచి యాస్పిరేషన్ జాయింట్ అడ్వైజర్ అప్‌దేశ్‌కుమార్ శర్మ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వైద్య, మహిళా, శిశు సంక్షేమశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆస్పత్రుల సమన్వయ అధికారి రవిబాబు నాయక్, మహిళా శిశు సంక్షేమాధికారి వరలక్ష్మి, ఎల్‌డీఎం రామిరెడ్డి, సీపీవో శ్రీనివాసరావు, నాగేంద్రప్రసాద్, సుజాతలు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో కార్తీకమాస భోజనాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీదత్త శేషసాయిబాబా వారి మందిరం ఆవరణలో భక్తులు పవిత్ర కార్తీకమాస భోజనాలు నిర్వహించారు. సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా భక్తుడు కెల్లా వేణుగోపాల్, పద్మ దంపతుల మనువడు బేతంచర్ల విధ్వాన్‌గౌతమ్‌సాయి 3వ పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు, బాబా భక్తులకు భోజన ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షులు వీటీవీ రమణారావు, కెల్లా శేఖర్, కర్రి రవీంద్రకుమార్, నాగరాజు, బేతంచర్ల నర్సింహారావు, కెల్లా ప్రకాష్, బైరెడ్డి సతీష్, అరవింద్, సురేష్, రమేష్, ఫణి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**-ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నహాలు**

**-నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి**

**-కేంద్రాల్లో సరిపడ గోనె సంచులు**

**-జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌రావు**

**రఘునాథపాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం కదిలింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రక్రియకు సన్నహాలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించే విధంగా మార్గ దర్శకాలు రూపొందించారు. ఎటువంటి సమ స్యలు తలెత్తకుండా వ్యవసాయ విస్తరణ అధికా రిణి అప్రమత్తం చేస్తున్నారు. ప్రతి కేంద్రంలో గోనె సంచుల కొరత లేకుండా సరిపడా అందు బాటులో ఉంచాలని ఆదేశించారు. గురువారం ఖమ్మం నియోజకవర్గంలోని అల్లిపురం రైతు వేదిక నందు వ్యవసాయశాఖ అధికారులు, విస్త రణ అధికారులు డివిజన్ అధికారులతో జరిగిన ముఖ్య సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ నూతి మధుసూదన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాలను పురస్కరిం చుకొని ఈ సంవత్సరం కూడా ధాన్యం కొను



గోలు చేయాలని ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి అధికారులతో కూడిన సమన్వయాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం నందు అన్ని రకాల పరీక్ష పనిముట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. వరి తూర్పుర పనిముట్లు అందజేయడంతో పాటు టార్పలిన్, గోనె సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ ఏడాది రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు సజావుగా చేపట్టాలన్నారు. సివిల్ సప్లయి సిబ్బందితో పలు సందేహాలు నివృతి చేసుకొని సమస్యలను ప్రస్తావించి నప్పుడు ఆయన వాటిని నివృతి చేశారు. గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి ముందస్తుగా ప్రణాళికబద్ధంగా కార్యచరణ రూపొందించుకొని అవసరమైన మేరకు తేమ శాతం, తాలు శాతం పరీక్ష పనిముట్లు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మధిర,కూసుమంచి వ్యవసాయశాఖ డివిజన్ సహాయ సంచాలకులు సరిత,విజయచందర్, శ్రీనివాసరావు, వివిధ మండలాల వ్యవసాయశాఖ అధికారులు, గ్రామ విస్తరణ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**సుజాతనగర్, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిం చారు. మండలంలోని లక్ష్మీదేవి పల్లితండా పంచాయతీలో శాస్త్రవేత్త శివ, ఏవో నర్మద, ఏఈవో శరత్‌లు వరి, పత్తి పంటలను పరిశీలించారు. వరిలో ప్రస్తుతం ఆశిస్తున్న దోమ, తెగుళ్లను పరిశీలించి వాటి నివారణకు సూచనలు చేశారు. దీనివల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని అన్నారు.

# సమస్యలపై గళమెత్తిన ప్రజలు

**-విద్యుత్ శాఖ పనితీరుపై పెల్లుబుకిన ప్రజాగ్రహం**

**-17 రకాల సమస్యలతో ఫిర్యాదులు చేసిన వినియోగదారులు**

**-డీఈ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు**

**భద్రాచలం ప్రభాతవార్త :**

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులకు గురువారం స్థానిక భద్రాచలం డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు డివిజనల్ ఇంజనీర్ జీవన్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ .. భద్రాచలం, మణుగూరు మండలాల్లోని విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొను సమస్యలపై అవగాహన కల్పిస్తూ వారి యొక్క సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకుని సమస్యలను పరిష్కరించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, టిఎన్ఎన్‌పీడీసీఎల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) వారి టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు వినియోగదారులు నేరుగా సమస్యను తెలియజేయవచ్చునని అన్నారు. అక్కడ నుండి సమస్య పరిష్కారం కొరకు వివిద విభాగాల్లో పనిచేసే విద్యుత్ శాఖ వారికి సమస్యను బదిలీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో వినియోగదారుల నుండి 17 రకాల ఫిర్యాదులు వచ్చాయని, వీటి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని వినియోగదారులకు హామీ ఇచ్చారు. అనేక మంది వినియోగదారులు స్థానిక విద్యుత్ శాఖ అదికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ మీటర్‌లకు నగదు చెల్లించినా, సకాలంలో మీటర్‌లు ఇవ్వడం లేదని, కేవలం 30 మీటర్ల పరిగణగా తీసుకుని నివాస కుటుంబాలకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఒక్క మీటర్ దాటినా అదనపు విద్యుత్ స్థంబానికి నగదు చెల్లించమంటున్నారని, వినియోగదారుల పట్ల విద్యుత్ శాఖ వ్యాపార దృక్పథంతో నడుకుంటుంది తప్పా ప్రజా శ్రేయస్సును దృష్టిలో తీసుకోవడం లేదని, ఇది ఎంతవరకు సబబు



అని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొంతమంది వినియోగదారులు తమ తమ ప్రాంతాల్లో నేటికి పాత తరం నాటి ఇనుప స్థంబాలే తుప్పు పట్టి శిథిలావస్థలో ఉండి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితులలో ఉన్నాయని, అటువంటి స్థంబాలను తక్షణమే తొలగించి వాటి స్థానంలో నూతన స్థంబాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా అనేక కాలనీ వాసులు లో వోల్టేజీతో టీవీలు, ఫ్యాన్‌లు, ఇతర గృహోపయోగ ఎలక్ట్రానిక్ పరికరాలు ఖాళిపోతున్నాయని, తక్షణమే విద్యుత్ వినియోగానికి సరిపడా ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను కాపాడాలని కోరారు. ఈ సదస్సులో భద్రాచలం, మణుగూరు మండలాల ఏవోలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**-అవసరమైన చోట కరెంటు స్తంభాలు వేయాలి .. సీపీయం**

భద్రాచలం పట్టణంలో వివిధ కాలనీలో అవసరమైన చోట కరెంటు స్తంభాలు వేయాలని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి లోవోల్టేజ్ సమస్య పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సదస్సులో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో మారుమూల కాలనీలలో కరెంటు స్తంభాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నారని వెంటనే అవసరమైన చోట కరెంటు స్తంభాలను వేయాలని అన్నారు. పట్టణంలో ఐరన్ కరెంటు పోల్స్ తొలగించి సిమెంట్ కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. టార్గెట్స్ పేరుతో కరెంటు బిల్లులు వసూలు చేసేటప్పుడు ప్రస్తుత బిల్లు చెల్లింపుకు సమయం ఉన్నా పెండింగ్ బిల్లులు కట్టించుకోకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కరించాలని అన్నారు. వినియోగదారులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్తు వాడకం పెరిగింది అనే పేరుతో కేటగిరీపెంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. విద్యుత్ వినియోదారుల సదస్సులో వచ్చి న సమస్యల్ని అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం

## -ఎస్‌బిఐటి ఒరియంటేషన్‌లో ఐటి రంగ నిపుణులు లాక్స్






**ఖమ్మం, ప్రభాతవార్త నవంబర్ 3 :** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికనుగుణంగా ముందుకు సాగితే విజయం తథ్యమని ఐటి రంగ నిపుణులు, టెక్నోజన్ సిఈఓ చేపూరి లక్ష్మీనారాయణ (లాక్స్) సూచించారు. ఖమ్మం ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ఒరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కళాశాల బయట జరిగే అంశాలలో అవగాహన పెంచుకోవాలన్నారు. అబ్దుల్ కలాం వంటి మహనీయులు చెప్పిన విధంగా విద్యార్థులు కలలు కనాలని, అవి సాధించుకునేందుకు నిరంతరం శిక్షణ పొందటం అవసరమన్నారు. అదే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న తరువాత ప్రణాళిక ప్రకారం ముందుగు సాగుతూ విజయ తీరాలను అధిరోహించాలని అన్నారు. కంపెనీలలో తక్కువ సమయంలో మారడం వల్ల అభివృద్ధి సాధించలేరని తెలిపారు. విద్యార్థులు తొలి ప్రయత్నంలో విఫలమైనంత మాత్రాన కృంగి పోకుండా విజయం సాధించేలా తిరిగి ప్రయత్నించాలని సూచించారు. దీని కోసం ఆయా రంగాల్లో నైపుణ్యం పెంపొందించు కోవాలన్నారు. విద్యార్థులు విధిగా కళాశాలకు హాజరవుతూ వారి లక్ష్యానికి అనుగుణంగా నైపుణ్యం పెంచుకొని ముందుకు సాగితే విజయం తథ్యమని అన్నారు. అనంతరం గత సంవత్సరం రికార్డు స్థాయిలో 270కి పైగా విద్యార్థులు ప్లేస్‌మెంట్‌లు సాధించేలా శిక్షణ నిచ్చిన యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందించారు. అదే విధంగా ఈ సంవత్సరం ప్లేస్‌మెంట్‌లు సాధించిన పలువురు విద్యార్థులకు మెమెంటోలు అందజేసి అభినందించారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చే విధంగా విద్యార్థులు ఈ సంవత్సరం ప్లేస్‌మెంట్‌లు సాధించేందుకు పలు రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత సంవత్సరం రికార్డు స్థాయిలో ప్లేస్‌మెంట్‌లు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో కూడా వారి సహాయ, సహకరాలు అందించాలని కోరారర. కార్యక్రమంలో భాగంగా తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంఓల టాస్క్ రీజియన్ కోఆర్డినేటర్ పూసల దినేష్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్‌కుమార్, అకాడిక్ డైరెక్టర్‌లు డాక్టర్ ఎవివి శివప్రసాద్, డాక్టర్ సుభాష్‌చందర్, ఇనుగుర్తి వంశీ, జి.ప్రవీణ్‌కుమార్‌లతో పాటు పలువురు హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## రేపు జడ్పీ స్థాయి సంఘాల సమావేశం

**ఖమ్మం, నవంబర్ 3 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ అన్ని స్థాయి సంఘాల సమావేశం 5న శనివారం ఉదయం 10.30 నిమిషాలకు జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో రెండవ స్థాయి సమావేశం గ్రామీణాభివృద్ధిపై ఉదయం 10.30 గంటలకు, నాలుగవ స్థాయి సంఘ సమావేశం విద్య, వైద్యం 11.30 గంటలకు ఒకటవ స్థాయి సంఘం సమావేశం ఆర్థిక, ప్రణాళికలపై మధ్యాహ్నం 12.30కు, అదే విధంగా ఏడవ స్థాయి సంఘం సమావేశం పనులు, మూడవ స్థాయి సమావేశం వ్యవసాయంపై మధ్యాహ్నం 2.30కు, ఐదవ స్థాయి సంఘం సమావేశం మహిళా సంక్షేమం, మధ్యాహ్నం 3.30కు, అదే విధంగా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘ సమావేశం సాయంత్రం 4.30కు జరగుతుందని తెలిపారు. గౌరవ సభ్యులు, సంబంధిత అధికారులు ఈ సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఫిజికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

**విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 3 ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బి .రవికుమా ర్‌కు ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ డిగ్రీ అందజేసింది. సింథసేన్ అండ్ కెరక్టరైజేషన్ ఆఫ్ ఎన్‌విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ బిఎల్ ఎస్ఎఫ్ సెరామిక్స్ అనే అంశంపై ప్రొఫెసర్ జి.ఎస్.కుమార్ పర్యవేక్షణలో సిద్ధాతం వ్యాసాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రెడ్డి, కె.ఎస్.ఎస్ రత్నప్రసాద్, ఫిజిక్స్ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ రవికుమార్‌కు అభినందనలు తెలిపారు.





## రామకృష్ణ మృతికి మంత్రి దిగ్భ్రాంతి

### -బాధిత కుటుంబానికి ఓదార్పు

**రఘునాథపాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త:** రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ గిరిజన నాయకుడు మాలోత్ రమేష్ కుమారుడు రామకృష్ణ మృతి పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఈ మేరకు కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి తనకు అత్యంత సన్నిహితుడైన రమేష్ తనయుడు మరణం తీరని లోటని వారిని ఈ సందర్భంగా ఓదార్చారు. మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ళ రవికిరణ్ మృతుని ఇంటికి వెళ్లి మంత్రి ఆదేశాల మేరకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరూ నాయక్, నాయకులు మందడపు నరసింహారావు, తొలపునూరి దానయ్య, రావెళ్ళ శ్రీనివాసరావు, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం..చేయూతనిద్దాం



**స్తంభాద్రి, నవంబర్ 3 ప్రభాతవార్త:** మానవసేవే మాధవసేవగా భావిస్తూ నిరుపేద కుటుంబాలకు చెందిన సుమారు 130 మందికి దోమ తెరలు, దుస్తులు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ప్రార్థించే పెదవులకన్న సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మాతృభూమి సేవా కమిటీ, వాసవి మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుల ఆధ్వర్యంలో బల్లేపల్లి సమీపంలో పేదలకు అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ చేయిచేయి కలుపుదాం.. చేయూతనిద్దామని, ప్రార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సొసైటీ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్, నిర్వాహకులు జ్యోతిరెడ్డి, పుష్ప, నవ్య, రమ్య, సన తదితరులు పాల్గొన్నారు.

## వన సమారాధనకు తరలిరండి



**స్తంభాద్రి, నవంబర్ 3 ప్రభాతవార్త:** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన ఖమ్మంలోని చెరుకూరి గార్డెన్‌లో నిర్వహించ తలపెట్టిన వన సమారాధనకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, యువజన జిల్లా శాఖ అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ కోరారు. గురువారం ఈ మేరకు వన సమారాధనకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ వన సమారాధనకు మాజీ మంత్రివర్యులు కృష్ణయాదవ్, జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు రమేష్‌తో పాటు జాతీయ, రాష్ట్ర, జిల్లాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## నేడు గొల్లగూడెంలో ఇస్లామిక్ బహిరంగ సభ



**ఖమ్మం, నవంబర్ 3 ప్రభాతవార్త:** నగర శివారు గొల్లగూడెం తాలిముల్ ఇస్లాం మదర్సాలో శుక్రవారం సాయంత్రం గొప్ప ఇసా ్లమిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్‌ఖాన్ ఖాస్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో హైదరాబాద్ అష్రపుల్ ఉలూమ్ మదర్సా నిర్వాహకులు మహ్మద్ అబ్దుల్ ఖవీ ప్రధాన వక్తగా హాజరవుతారని పేర్కొన్నారు. వారితో పాటు నగరానికి చెందిన మహ్మద్ సయిద్ అహ్మద్, ముఫ్తీ జలాలుద్దీన్‌లు కూడా సభలో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ సభలో ఖురాన్ మజీద్ కంఠస్థం చేసిన ఎనిమిది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించడం జరుగుతుందని తెలిపారు. సభకు జిల్లా నలుమూలల నుం చి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. మహిళల కొరకు సభలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు రవూఫ్‌ఖాన్ పేర్కొన్నారు.

## వికలాంగుల బందు అమలు చేయాలి



**రఘునాథపాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను దృష్టిలో పెట్టుకొని వికలాంగుల బందు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న నిర్వహించతలపెట్టిన పోరాట దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా సమితి పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల చెల్లిస్తున్న రూ.3016 పించన్‌ను రూ.6వేలకు పెంచి, బ్యాక్‌లాగ్ పోస్టులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పించన్ల ఏరివేత ఉత్తర్వుల 17ను తక్షణమే రద్దు చేసి హక్కుల పోరాట దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గద్దం ఖాసీం, జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి గుడిబండ్ల సురేష్, ఇనుప ఉపేందర్, టౌన్ అధ్యక్షులు భిక్షమయ్య, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీను పాల్గొన్నారు.




## జనంకోసం మనం ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్3:





మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ్‌నగర్‌కు చెందిన రేగళ్ల రిత్విన్ అనే చిన్నారి వైద్యఖర్చుల కోసం గురువారం జనంకోసం మనం స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ గూడూరి కృష్ణారెడ్డి, సభ్యులు పూనాటి పాపయ్య, వేముల భాస్కర్, వారా రామారావు, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, బత్తిన సాంబ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్3:



గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యూలరైజ్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసవేతనాలు రూ.26వేలుగా సవరించి అమలుచేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎండీ.గౌస్, డి.వీరభద్రం, నాగార్జున్, నర్సింహారావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్3:

ఈ నెల 27న మణుగూరులో జరగనున్న యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి.రాము కోరారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో పర్యటించి మహాసభలకు పలువురిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.వెంకన్న, కె.సీతారాములు, బి.కాంతారావు, బి.భాస్కర్‌రావు, ఎం.ఇంద్రసేనారెడ్డి, ఎస్కే.మీరాహుస్సేన్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సింగరేణీయులు సీపీఆర్ఎంఎస్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్3:

మాజీ సింగరేణీయుల కోసం జారీచేసిన ఆరోగ్యకార్డు (సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ మెడికల్‌కార్డు)లను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతీఏటా డిసెంబర్ 31న కార్డుల కాలపరిమితి ముగుస్తుందని కానీ ఈ సంవత్సరం నవంబర్ 30వ తేదీతోనే ముగియనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు సీపీఆర్ఎంఎస్ కార్డులు పొందిన మాజీ సింగరేణి ఉద్యోగులు



ప్రతిఒక్కరు తమకార్డుల కాలపరిమితిని వచ్చే ఏడాది డిసెంబర్ 31వ తేదీవరకు పొడిగించుకొని కొత్తగా రెన్యూవల్ చేసుకునేందుకు సింగరేణి యాజమాన్యం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఖమ్మంతోగు, బుడుగుల రహదారి మరమత్తులు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్3:



మండలంలోని బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగుల, మల్లెతోగు ప్రధాన రహదారికి మరమత్తులు చేయాలని కోరుతూ కొండాపురం భూగర్భగని ప్రభావిత గ్రామాల ప్రజలు గురువారం మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నాలుగు గ్రామాల్లో ఖాళీగా నిరుద్యోగ యువతకు ఓబీ కంపెనీల్లో కాంట్రాక్టు కార్మికులుగా ఉపాధి కల్పించాలని, ఆయా గ్రామాల్లో సింగరేణి ఆధ్వర్యంలో మెడికల్‌క్యాంపులు ఏర్పాటుచేయాలని, బుడుగుల గ్రామంలో మంచినీటిబోరు ఏర్పాటుచేయాలని, సీఎస్ఆర్ నిధులతో పాఠశాల నిర్మించాలని గ్రామస్తులు వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. టీబీజీకేఎస్ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఐఎఫ్‌టీయూ నాయకులు నాసర్‌పాషా,బండ్ల కృష్ణ, బి.ఆదినారాయణ, చంద్రయ్య, దేవయ్య, గంగరాజు, లక్ష్మయ్య, సోమయ్య, జోగయ్య, మాసయ్య, నగేష్, ఉంగయ్య, రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తురాలికి లయన్స్ క్లబ్ ఆర్థికసాయం

అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.

మండలపరిధిలోని అమెర్దా గ్రామపంచాయితీలోని కాలనీకి చెందిన బాలిక జెట్టి సాహితి సికిల్‌సెల్ వ్యాధితో బాధ పడుతోంది.దీంతో ఆమెకు ప్రతినెలా రక్తమార్పిడి చేయాల్సి వస్తోందని,నిరుపేద కుటుంబానికి చెందిన వారు లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం వారిని ఆశ్రయించగా స్పందించి,గురువారం 6వేల రూపాయలు నగదు అందజేశారు. రీజినల్ చైర్మన్ గంటా రమేష్,క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మంతెన రత్నాకర్,కమటం నరేష్,డిస్ట్రిక్ట్ కేబినెట్ మెంబర్ సుంకరి సురేందర్,సభ్యులు సజ్జ శ్రీను,గద్దల రామకృష్ణ,మేకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## న్యాయవాదులపై దాడులకు పాల్పడే దుండగులను కఠినంగా శిక్షించాలి

**-బార్ అసోసియేషన్ అధ్వర్యంలో విధుల బహిష్కరణ**

మణుగూరు రూరల్,నవంబర్ 03 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు కోర్డు ఆవరణలో న్యాయవాది ఎస్.సత్యనారాయణపై దాడికి నిరసనగా మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూర్మ విజయ్‌రావు మాటా ల్లడుతూ.. నిత్యం చట్టం,న్యాయం కోసం పాడుపడే న్యాయవాదులపై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వం వెంటనే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టాని అమలు చేయాలని,న్యాయవదులపై దాడులకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. న్యాయవాదులు చిర్ర రవి,కందిమల్ల నర్సింహరావు, జాడి చొక్కయ, వెంకటరత్నం, భాస్కర్, శైలజ,సంధ్య,కవిత, సావిత్రి,బిక్కసాని శ్రీనివాస్,సరస్వతి పాల్గొన్నారు.

## వరి కోతలు షురూ..!

కరకగూడెం,ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో సాగు వరిపంట కోతలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అక్కడక్కడ మెదటి దశలో కోతకు వచ్చిన పంట పోలాలు తడి ఆరకపోవడంతో ఇబ్బందిగా ఉన్నప్పటికి రైతులు మాత్రం కోతలను ప్రారంభించారు.మండల వ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో వరిసాగు విస్తీర్ణం నమోదైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.బుధవారం నుంచి వాతావరణంలో ఒక్కసారిగా మార్పు కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం మండలంలో తేలికపాటి వర్షం కూడా పడింది ఈ అకాల వర్షానికి రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతు ఆరుగాలం శ్రమించి పండిచిన పంట తీరా చేతికందే సమయానికి ఏదో ఒక రూపంలో పంట నష్టం జరుగుతుందని తీవ్ర నిరాశకు గురి అవుతున్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం

**సయ్యద్ ఇక్బల్ హుస్సేన్**

కరకగూడెం,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ విప్,పినపాక శాశన సభ్యులు రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై గెలిచి నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నానని చెప్పి అధికార



టీఆర్ఎస్ పార్టీలో చేరి మండలంలో ఎక్కడా అభివృద్ధి చేసిన దఖాలా లేదని అంతా శూన్యం అని ఆరోపించారు కార్యకర్తల కష్టంతో గెలిచిన ఆయన మండల ప్రజలను విస్మరించారని అన్నారు.ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు కనుసోత్ సాగర్, మండల నాయకులు కోరగట్ల విశ్వనాధం,చెన్నూరి రవిందర్, పోలెబోయిన సీతరాంబాబు, గోగు కిరణ్,చెన్నూరి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓసీల ప్రైవేటీకరణను అడ్డుకుందాం:సారయ్య



**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఓసీ-3, ఇల్లెందు ప్రాంతంలోని పూసపల్లి, రొంపేడు ఓసీలను ప్రవేటీకరణను అడ్డుకుందామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య పిలుపునిచ్చారు. గురువారం టేకులపల్లి మండలంలో కోయగూడెం ఉపరితలగనిలో జరిగిన పిట్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, కార్మికులకు రావాల్సిన 11వ వేజ్ బోర్డు పరిష్కరించడంలో కాలయాపన చేస్తుందని, మినిమమ్ గ్యారెంటీ బెనిపిట్ ఏభై శాతం ఇవ్వాలని జాతీయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం మాత్రం పది శాతం ఇస్తామంటుందని, డీపీఈ గైడ్‌లైన్స్ ప్రకారం పెరుగుదల ఉంటుందన్నారు. యాజమాన్యం ప్రభుత్వ ప్రతిపాదనను ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థ లాభాలను పక్కదారి పట్టిస్తుందని, జెన్కో నుంచి రావాల్సిన బకాయిలు వసూలు చేయకుండా కంపెనీకి రావాల్సిన వడ్డీని మాఫీ చేయడం సరికాదన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్‌ల్లో బొగ్గు వెలికి తీసే ప్రక్రియను ప్రవేటు వారికి అప్పజెబుతున్నారని అన్నారు. ఈ విధానాన్ని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. కోయగూడెం ఓసీ-3 ప్రవేటీయరణకు వ్యతిరేకంగా ఉద్యమాలకు కార్మికులు సిద్దంగా ఉండాలని, జేకే-5 ఓసీ విస్తరణలో భాగంగా పూర్తిగా ప్రవేటు వారికి అప్పచెప్పే ప్రక్రియను మానుకోవాలని, పూసపల్లి, రొంపేడు ఓసీపీల పనులను సింగరేణి చేపట్టాలని డిమాండ్ చేశారు. ఓసీల ప్రవేటీకరణను డ్డుకునేందకు కలిసి వచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామని తెలిపారు. పీఎల్ఆర్ బోనస్‌లో కార్మికులు యూనియన్‌కు తమవంతు బాధ్యతగా ఆర్థిక సహాయం చేసిన కేటీసీ కార్మికులకు దన్యవాదాలు తెలిపారు. సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి అయిదు సంవత్సరాలు అవుతోందని, హైకోర్టు తీర్పు ప్రకారం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం కేవలం ప్రేక్షకపాత్ర పోషిస్తుందని, కార్పోరేట్ స్ట్రక్చర్ సమావేశాలు లేక కార్మికుల సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అన్న చందంగా మారిందని విమర్శించారు. ఈ పిట్ సమావేశంలో బ్రాంచి సహాయ కార్యదర్శి దాసరి రాజారామ్, టీజేఏస్ రాష్ట్ర సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి గుగులోత్ రాంచందర్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్‌అహ్మద్, జోగారావు, వెంకటనర్సయ్య, వెంగళ రవి, సర్వర్, రమేష్‌బాబు, కరుణ శంకర్, రామకృష్ణ, భూక్యా బాలు, బండి సీతారాములు, వళి, ఖయ్యూం, అహ్మద్, బియ్యని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: కూరాకుల



**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని డీసీసీబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. టేకులపల్లి మండలం లోని ఓ రైతు ఆకస్మికంగా మృతి చెందడంతో రైతుబీమా ద్వారా వచ్చిన చెక్కును గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. డీసీసీబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణంతో పాటు జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, బేతంపూడి పీఏసీఎస్ ఛైర్మన్, డీసీసీబి డైరెక్టర్ లక్కినేని సురేందర్‌రావుల చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట రుణాలు, వ్యాపారులకు ముద్ర రుణాలు ఇచ్చి అన్ని రకాల ఆదుకుంటుందన్నారు. ఇప్పటికే రూ.కోట్లు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా సకాలంలో రుణం, వడ్డీ చెల్లించిన రైతులకు మరింత పెంచి రుణం ఇచ్చేందుకు నిధులు మంజూరీ చేయాలని పీఏసీఎస్ ఛైర్మన్ లక్కినేని సురేందర్‌రావు డీసీసీబి ఛైర్మన్‌ను, డీసీసీబి మేనేజర్‌ను కోరారు. దాస్‌తండాకు చెందిన బానోత్ ఇందులాల్ అనే రైతు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రైతు బీమా పథకం ద్వారా వచ్చే ప్రమాద బీమాకు మరణ ధ్రువీకరణ పత్రమును సర్పంచి బోడ నిరోషామంగీలాల్, కార్యదర్శి ప్రశాంత్ ఇవ్వడం, ఏవో అన్నపూర్ణ, ఏఈవో విశాలలు సకాలంలో ఆన్‌లైన్ ప్రాసెస్ చేయడంతో ఆ రైతుకు వెంటనే రూ.5 లక్షలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మూడు సంజయ్, నోముల భాస్కర్, మధురెడ్డి, సత్యనారాయణ, గణేష్, రవి, సర్ధార్, చందర్‌సింగ్‌లు పాల్గొన్నారు.

# 6న బోడులో జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభను ఈనెల 6న టేకులపల్లి మండలం బోడులో నిర్వహిస్తున్నట్లుఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న, ఇఫ్టూ అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణిలు తెలిపారు. గురువారం ఇల్లెందు మండల పరిధిలోని సుభాష్‌నగర్, బాలాజీనగర్, ఇందిరానగర్, సుదిమళ్ల, విజయలక్ష్మినగర్, తిలక్‌నగర్, సీఎస్‌పిబస్తీ, మిట్టపల్లి, రొంపేడు, కొమ్ముగూడెం, మామిడిగూడెం పంచాయతీల్లో గ్రామపంచాయతీ కార్మికులతో జరిగిన మహాసభ ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు నెలకు రూ.26 వేలు చెల్లించాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, పెరిగిన జనాభా ప్రకారం కార్మికులను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో ఇఫ్టూ ఏరియా కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, జీపీ వర్కర్స్ యూనియన్ ఇల్లెందు మండల అధ్యక్ష, కార్యదర్శులు సనప నాగేశ్, తొగర సామేల్, నాయకులు కాంగుల కిరణ్, విజయ్, చింతల భాగ్యమ్మ, తిరుపతి, అరుణ, శ్రావణ్, రామారావు, వెంకన్న, సంపత్, కిరణ్, వెంకటేశ్వర్లు, బాలరాజు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

**గుండాల, నవంబరు 3 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానా లపై అవలంభిస్తున్న వైఖరిపై అలుపెరుగని పోరాటాలుచేసి అమరులైన వారి ఆశయాలను కొనసాగిస్తామని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి అన్నారు. కొడవటంచ గ్రామంలో గురువారం అమరవీరుల స్థూపంవద్ద జెండా ఎగరవేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో గోదావరిలోయ పరివాహక ప్రాతంలో లక్షలాది పోడుభూములు గిరిజనులకు పంచిపెట్టి రాజ్యం చేతిలో ఎందరో అమరుల య్యారని ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్‌యస్ ప్రభుత్వాలు పేదప్రజలపై మోయలేని భారాలు మోపుతూ పీల్చిపిప్పి చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం వర్గ పోరాటాలు నిర్మిస్తూ ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం కొనసాగిన ప్రజా పోరాటాలలో అనేక మంది తమ ప్రాణాలు అర్పించారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యంచేసిన కుట్రలో ఎన్‌కౌంటర్ రూప ంలో కొంతమంది మరణించగా, అనారోగ్యంతో మరికొంతమంది అమరులయ్యా రని రామ నర్సయ్య, దొరన్న, ఎల్లన్న, బాటన్న, లింగన్న, ముక్తార్‌పాష, మురళి, సురేశ్ కాచనపల్లి, ముస్మి అమరవీరుల త్యాగాలు వృధాకాకూడదని జనత ప్రజాస్వామికవిప్లవం కోసం తమ నిండు ప్రాణా లు అర్పించారని కొనియాడారు. ఎన్ని నిర్బం ధాలు ఎదురైనా ప్రజా ఉద్యమంలో న్యూడెమ క్రసీ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుం దని వెనుకడుగు వేసే ప్రసక్తేలేదన్నారు. ఏజెన్సీ లో సాగు చేసుకుం టున్న పోడుభూముల సర్వేచేసి ప్రతీ ఒక్కరికి పట్టాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఈసం మల్లన్న, యానయ్య, రమేశ్, వజ్జ మంగయ్య, సమ్మయ్య, కోరం సూరిబాబు, సాంబశివరావు, చీమల రమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత



**గుండాల, నవంబరు 3 ప్రభాతవార్త :** పాలగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు వసంతరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో గురువారం మండ లంలోని గ్రామీణ వైద్యులు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసారు. వసంతరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొళ్ళపల్లి రమేశ్, టి రాము, భాస్కర్, కె రాములు, సత్యం, సతీష్, నారాయణ, రాంబాబు, బాలు, నర్సింహారావు పాల్గొ న్నారు.

## మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో జరిగే మిడ్డే మీల్స్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) అఖిల భారత 2వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఇల్లెందు పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గోడ పత్రికల్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుల్తానా మట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని, ప్రభుత్వమే గుడ్లు, సరుకులు సరఫరా చేయాలని, కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ మహాసభలలో పై సమస్యల పరిష్కారం కోసం తీర్మానించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సీఐటీయూ ఇల్లెందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, బోలెం లక్ష్మి, ఉమ, రాంరతి, పాప, పద్మ, విజయకుమారి పాల్గొన్నారు.

## ఏకాగ్రతతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే: జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఒక లక్ష్యం పెట్టుకొని ఏకాగ్రతతో పనిచేస్తే ఏదైనా సాధ్యం అవుతుందని సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న యువతీ, యువకులకు దేహదారుడ్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని గురువారం 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. దేహదారుడ్యంతో పాటు రాత పరీక్షకు కూడా అవసరమైన శిక్షణను ఇస్తామని, దానిని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఇల్లెందు సీఐ బానోత్ రాజు మాట్లాడుతూ అభ్యర్థులకు తమ శాఖ తరుపున అవసరమైన శిక్షణను, సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఫిజికల్, ఈవెంట్స్‌తో పాటు రాత పరీక్ష కూడా చాలా ముఖ్యమైందన్నారు. గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ మాట్లాడుతూ అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయం నందు ఏర్పాటు చేస్తామని నిరుపేద, నిరుద్యోగలకు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎ బండి వెంకటయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా మన ఊరు మనబడి పనులు

దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త : పట్టణ కేంద్రంలోని అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయి. గురువారం ఇరిగేషన్ డిఇ కృష్ణ, జెఇ శివకుమార్ పర్యవేక్షణలో పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. శిదిలావస్థలో ఉన్న పాత వంటషెడ్ , ఇరుకు గదులతో అరకొర సౌకర్యాలతో ఉన్న మరుగుదొడ్లను జెసిబి సహకారంతో పూర్తిగా తొలగించే ఏర్పాట్లు చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న చెట్లను



తొలగించి శుభ్రపరిచారు .దీనిలో భాగంగా పాఠశాల చుట్టూ ప్రహరీ ( కాంపౌండ్ వాల్), మరుగుదొడ్ల నిర్మాణాలు, వంటషెడ్లు ఏర్పాటు, పాఠశాల అంతరగదులలో ఫ్యాన్లు ఏర్పాట్లు వంటి పనులను వేగంగా చేయిస్తున్నారు. స్థానిక పంచాయితీ సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఈ పాఠశాలతో పాటుగా కాంప్లెక్స్ పరిదిలో ఉన్న మిగతా ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలో కూడా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంప్లెక్స్ హెచ్ యం మస్తాన్ అధికారులను కోరారు. కార్యక్రమంలో టిఆర్‌యస్ యువనాయకులు రొయ్యల కుమార్, పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్ రౌతు సురేష్, హెచ్ యం శేషవర్ధిని పాల్గొన్నారు.

# అమెరికన్ డాక్టరేట్ అందుకున్న వాస్తుసిద్ధాంతి పదిరావూరి

అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త. మండలపరిధిలోని మొండికుంటకు చెందిన వాస్తుసిద్ధాంతి పదిరావూరి శ్రీనివాసాచారికి అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది. గతంలో వాస్తు సామ్రాట్, వాస్తు దైవజ్ఞ రత్న అవార్డులు పొందిన ఆయనకు అంతర్జాతీయ జ్యోతిష ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం థాయిలాండ్‌లో అమెరికన్ డాక్టరేట్‌తో పాటు అమెరికన్ మెంబర్ షిప్ అందుకున్న ఆయనకు మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మొండికుంట సర్పంచ్, ఉపసర్పంచ్‌లు



మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, మల్లెలమడుగు మాజీ ఉపసర్పంచ్ కమటం వెంకన్న చరవాణిలో శుభాకాంక్షలు తెలుపగా, గురువారం ఖమ్మం చేరుకున్న ఆయనకు మొండికుంట బాల్యమిత్రులు కుందూరు శ్రీనివాసరెడ్డి, తూము సత్యనారాయణ, తునికేసి సురేందర్‌రెడ్డి, మామిడి శ్రీను, కాసరబాద సందీప్ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్‌తో కలిసి నడిచిన నాగమణి

దమ్మపేట, నవంబర్ 3 ప్రభాతవార్త: భారత్ జోడో యాత్రలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి నడిచారు. జోడో యాత్రలో భాగంగా శంషాబాద్ నుండి ఆరాంఘర్ వరకూ జరిగిన రాహుల్ పాదయాత్రలో పాల్గొని ఆయనతో పాటు కొంత సేపు నడిచారు. రాహుల్ గాంధీతో కలిసి జోడో పాదయాత్రలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా నాగమణి పేర్కొన్నారు. భావి ప్రధాని రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకూ దేశ సమైక్యతను కాపాడటం కోసమే భారత్ జోడో యాత్ర తలపెట్టి అశేషజనవాహిని మద్యం విజయవతంగా పాదయాత్ర సాగుతుందని అన్నారు.



# దినసరి కార్మికుల డిమాండ్‌లు పరిష్కరించాలి

దమ్మపేట, నవంబర్ 3 ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో, పాఠశాలల్లో పనిచేస్తున్న దినసరి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల సాధనకై గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న దినసరి కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దినసరి కార్మికులందరిని



క్రమబద్ధీకరించాలని, అర్హులను రెగ్యులర్ చేయాలని, ఆరోగ్యబీమా కల్పిస్తూ ఆరోగ్య కార్డు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం సకాలంలో ఇవ్వాలని, లాక్‌డౌన్ సమయంలో రావల్సిన ఆరు నెలల వేతనాలను తక్షణం చెల్లించాలని కోరారు. చనిపోయిన కుటుంబాలకు ఒక ఉద్యోగం ఇవ్వాలని, స్త్రీలకు ప్రశూతి సెలవులు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు, దినసరి కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పినపాక నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

### -అధ్యక్ష, కార్యదర్శులుగా తోట గంగాధర్, శ్రీరాంబృహస్పతి

పినపాక ప్రభాతవార్త: పినపాక ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం ఏర్పాటు చేసారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా తోట గంగాధర్(ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ బృహస్పతి(నవ తెలంగాణ), ఉపాధ్యక్షులుగా కట్టా శ్రీనివాసరావు(వార్త) సహాయ కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారిగా గంగాధర్(జనం సాక్షి), సలహాదారుగా శంకర్(విశాలాంధ్ర), క్రీడలు సాంస్కృతి విభాగం సారయ్య(మనం)లను ఏకగ్రీవంగా ఎన్నువడం అన్నారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులుగా సాంబశివరావు, విజయ్, సభ్యులుగా భీమరాజు, చైతన్య, బొగ్గం రమేష్, వినయ్, లవకుమార్, రామకృష్ణ, సున్నం శ్రీలత లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తోట గంగాధర్ మాట్లాడుతూ .. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి



చేరవేస్తూ వారధిగా మీడియా విధులను నిర్వహిస్తామని తెలిపారు. సమిష్టిగా నిర్ణయాలతో ప్రెస్ క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దెందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు.

# అశ్వారావుపేట వార్త



## జడ్‌పిటిసి సేవలు అభినందనీయం



దమ్మపేట రూరల్ ,నవంబర్ 3 ప్రభాతవార్త : ఆరోగ్య సంక్షేమ ఫలాలను మండలానికి అందించడంలో విశేషకృషి కనబరచిన జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావును పట్వారిగూడెం గ్రామానికి చెందిన పలువురు యువకులతో పాటుగా వైద్య ఆరోగ్య సిబ్బంది గురువారం అభినందించారు. మండలంలో 108 లేక అత్యవసర సమయాలలో నిరుపేద రోగులు అవస్థలు పడుతున్న విషయం అనేక మార్లు జడ్‌పిడిసి ద్వారా శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకి స్థానికులు తెలపడంతో ఆయన సానుకూలంగా స్పందించడం వల్ల మండలానికి 108 కల సాకారం అయ్యిందని యువకులు తెలిపారు. కాలనీలకు, ప్రతి 2వేల మందికి అన్ని సమయాలలో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు జిల్లా ఆరోగ్య కమిటీ సభ్యులుగా ఉన్న జడ్‌పిటిసి పైడి చొరవతో జిల్లా వైద్యాధికారులు, జడ్‌పి ఛైర్మన్‌లకు పలుమార్లు అభ్యర్ధించగా మండలంలో పలు చోట్ల ఆరోగ్య ఉపకేంద్రాలను మంజూరు చేయించడంలో జడ్‌పిటిసి చేసిన విశేష కృషికి అభినందిస్తూశాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పట్వారిగూడెం ఉపసర్పంచ్ రెడ్డిమళ్ళ నాగయ్య, బొల్లికొం డ ప్రభాకర్, రాయల నాగేశ్వరరావు, పామాయిల్ సంఘం డైరెక్టర్ కొ య్యల అచ్యుతరావు, కాక భరత్, వైద్య సిబ్బంది, మలేరియా వైద్యులు కిషోర్ రెడ్డి, పిహెచ్ మెడికల్ అధికారులు నీలిమ, మాధురి, స్థానికులు ఉన్నారు.

## ంక్కి నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోండి



దమ్మపేట రూరల్ ,నవంబర్ 3 ప్రభాతవార్త : ప్రముఖ సినీ నటుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఇంటి చుట్టూ గత రాత్రి గుర్తుతెలియని దుండగులు రెక్కీ నిర్వహించి, పవన్‌పై దాడులు చేయాలని ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన మండల అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు ఆంధ్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ లో పవన్ కళ్యాణ్ ఇంటి చుట్టూ రెక్కీ నిర్వహించడంపై జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు పలు చోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఒక వేళ తన అభిమాన నాయకుడి పై దాడి చేయాలని ఎవరైనా ప్రయత్నించినా, చేసినా తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని అభిమానులు హెచ్చరించారు. కార్యక్రమంలో నాగు, సతీష్, భీమా, హరి తదితరులు ఉన్నారు.

## 108 సేవలను వినియోగించుకోండి

ఎల్కతుర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు ఆపద సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108ను సకాలంలో వినియోగించుకోవాలని సిబ్బంది డ్రైవర్లు మండల కేంద్రంలో ప్రజలకు అవగాహణ సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానీ డెలివరీ, యాక్సిడెంట్లు ఏ ఆపదలో ఉన్న తక్షణమే 108కు ఫోన్ చేస్తే వెంటనే మీ ముందు వాహనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పైలేట్ (డ్రైవర్) ఆరూరి రాజు, కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీల ద్వారా ఏజెన్సీలో అధిక ఋణాలు

## -రైతుబిడ్డల చదువుకు పూర్తి సహకారం -బకాయిలు చెల్లించకుంటే జప్తులు



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 3**

సహకార సంఘాల ద్వారా రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం అదిక ఋణాలు సమకూరుస్తున్నామని రైతుబిడ్డల ఉన్నత చదువుల కోసం విద్యాఋణాలు కూడా అందజేస్తుందని డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. కారేపల్లిలోగల డిసిసిబి బ్యాంకును గురువారం తనిఖీ చేసారు. బాంకు మేనేజర్, సొసైటీ సిఇవో, పాలకవర్గసభ్యులతో సొసైటీ అందజేస్తున్న ఋణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విదేశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు 750 మందికి ఋణాలను సమకూర్చినట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో మార్టిగేజ్ సమస్యతో తక్కువ ఋణాలు అందుతున్నాయని దీనిని అదిగమించే క్రమంలో సొసైటీల ద్వారా ఋణాలను అధికంగా అందిస్తున్నట్లు చెప్పారు. డిసిసిబికి టెస్కాప్ ద్వారా రూ. 618 కోట్లు ఇచ్చారని వాటికి అదనంగా డిసిసిబి నిదులను కలిపి రైతులకు వివిధ రూపాలలో రూ. 1038 కోట్ల ఋణాలను అందించటం జరిగిందన్నారు. ప్రధానంగా ఋణాలు తీసుకున్న వారు సకాలలో తిరిగి చెల్లిస్తే మరికోంతమందికి ఋణసౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందన్నారు. మొండిబకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి సంబందించిన బకాయిల వసూళ్ల జప్తులుచేయడానికి సైతం వెనుకాడేది లేదన్నారు. సొసైటీలు ఋణాలు పెర్టిలైజర్స్ అమ్మకాలపైనే కాకుండా పరపేతతర వ్యాపారాలు నిర్వహించాలన్నారు. సంఘాలు బలోపేతం కావటానికి రైతులు అభివృద్ధి చెందాలన్నా ఇరువురి మధ్య సమన్వయం ఉండాలన్నారు. సొసైటీ రైతుల వద్ద నుండి డిపాజిట్లు సేకరణ బంగారు తాకట్టు ఋణాలు ఇతర వ్యాపారాలు నిర్వహించుకోవచ్చన్నారు. అదేవిధంగా సబ్సిడి ఋణాలను కూడా డిసిసిబి సమకూరుస్తుందని ,కోళ్ల పారం, ఇటుకబట్టీలు,కారం మిల్లు, వాటర్ ప్లాంటు వంటివి పెట్టుకోవచ్చన్నారు. చిన్న వ్యాపారులకు రూ 50వేల ముద్ర లోన్లు ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం ఛైర్మన్‌ను పాలకవర్గ సభ్యులు, డిసిసిబి, సొసైటీ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంపూడి నరసింహారావు, సొసైటీ సిఇఓ బొల్లు హన్మంతరావు, వైస్ ఛైర్మన్ దారావత్ మంగీలాల్, తెరాస మండల అద్యక్షులు తోటకూరి రాంబాబు, డైరక్టర్లు అడ్డగోడ అయిలయ్య, మర్సకట్ల రోశయ్య, బానోతు హీరాలాల్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి




**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 3**

గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్య కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు వీలుగా పంచాయతీతో పాటు అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని బాగ్యనగర్ తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ అన్నారు. మండల పరిదిలోని బాగ్యనగర్‌తండా పంచాయతీ కార్యాలయంలో గురువారం విలేజి హెల్త్ శానిటేషన్ హైడ్ న్యూట్రేషన్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్‌తోపాటు ఎఎన్ఎం సుశీలలు మాట్లాడుతూ వ్యాధులను నియంత్రించే క్రమంలో ప్రధానంగా గృహిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇంటింటికి తిరిగి తెలపాలన్నారు. ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాదిగ్రస్తులు అదికం అవుతున్న తరుణంలో గృహాలలో వినియోగించే నూనెలపై అవగాహన కల్పించాలన్నారు. కూరలు, పిండివంటలకు వినియోగించిన నూనెను తిరిగి వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అంగన్వాడీ కేంద్రాలలో సరైన పోషక విలువలున్న పదార్దాలను అందజేయాలని సూచించారు. అన్నివర్గాల కుటుంబాలకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు సీమ ంతం, చిన్నారులకు అక్షరాబ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ తమ స్వంత ఇంటిని ఎలా తీర్చిదిద్దుతారో అదేవిదంగా గ్రామాలలో రహదారులపై చెత ్తచెదారం వేయకుండా పంచాయతీ పాలకవర్గాలకు సహకారం అందివ్వాలన్నారు. అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగ్యనగర్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్, అంగన్వాడీ టీచర్లు సుజాత, సరిత, పద్మ,ప్రేమలత, హైమావతి,సరోజ, కౌసల్య, పంచాయతీ సిబ్బంది రామదాసు పాల్గొన్నారు.

# అయ్యప్పల నిత్య అన్నదానం ప్రారంభం





**కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:**

ఆధ్యాత్మికత జీవనం మానవళి అభివృద్ధికి తొలిమెట్టని ఇల్లందు నియోజకవర్గ సామాజిక రాజకీయ నాయకులు పెండేకట్ల యాకయ్య దొర, గురుస్వామి మొండ్రు పుల్లయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్ ఎర్ర నాగార్జున్, పూజారి తాళ్లూరి జనార్దన్ అన్నారు.మండల కేంద్రమైన కామేపల్లిలోని షీర్డీ సాయిబాబు మందిరంలో మొండ్రు పుల్లయ్య గురుస్వామి (31వ పడి) ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం 5వ,సంవత్సరంలో భాగంగా 41 రోజుల పాటు నిర్వహించనున్న అయ్యప్ప స్వాముల నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురువారం వారు లాంఛనంగా ప్రారంభించారు.అయ్యప్పకు సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించిన అనంతరం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తిశ్రద్దలతో పడిపూజను కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, సత్ ప్రవర్తనతో ముందుకు నడవాలని కోరారు.నిర్వాహకులు మొండ్రు పుల్లయ్య గురుస్వామిని, అయ్యప్ప భక్తులను యాకయ్య దొర అభినందించారు.ఘనంగా నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమం ఆరంభంలో గ్రామ పెద్దలు అంతోటి అచ్చయ్య, అజ్మీర రాజునాయక్, బూడిదంపాడు సర్పంచ్ మీరా, కల్తీ పాపారావు, సుమన్, ఈసం హన్మంతరావు, ఆరుద్రబ్రహ్మాం, పూజారి సంక సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో కార్తీక ఏకాదశి ఉత్సవాలు

**కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:**





కామేపల్లిలో బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో కార్తీక ఏకాదశి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి.ఈ సందర్భంగా మహాశివునికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.అనంతరం అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో శివ నామ సంకీర్తన ఏకాహం ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, భక్త మండలి అధ్యక్షులు జి.శివాజీ, జి.నాగభూషణరావు,పెరుగు సైదులు,నాగయ్య,పొరండ్ల నర్సింహారావు, భాగ్యమ్మ, కేశగాని నాగయ్య,కేసగాని శ్రీనివాస్, నాగబండి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.




## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 3**

యువకులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కారేపల్లి ఎస్ఐ పి రామారావు తెలిపారు. మండల పరిదిలోని పేరుపల్లిలో గురువారం ప్రజలు, యువకులతో మాట్లాడారు. యువకులు తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటూ మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్తానం పొందాలన్నారు. నేడు అనేక మంది యువకులు తమ భవిష్యత్‌పై సరైన అవగాహన లేక పలు రకాలుగా తమ జీవితాన్ని ఇబ్బందులకు గురిచేసుకుంటున్నారని అన్నారు. ఈనెల 11న జరిగే మెగా లోక్ అదాలత్‌లో ఏవైనా కేసులుంటే ఇరువర్గాలవారు పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలన్నారు. యువకులు ఎంచుకున్న లక్ష్మానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు,వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, పిసి సీతారాములు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ మాదినేని సునీత



**వైరా,నవంబర్03,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బోజన సౌకర్యాలు ఏ విధంగా అందుతున్నాయి. అదేవిధంగా కేంద్రం వద్ద పిల్లలకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని పలు విషయాలను అంగన్‌వాడీ సిబ్బందిని సునీత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాన్ని గర్భిణీ స్త్రీలు ఉపయోగంచుకోవాలని, ఆరోగ్య సమస్యలను అంగన్‌వాడీ కేంద్రం సిబ్బందికి తెలియజేయాలని మాదినేని సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో శారద, శ్రీదేవి, రేణుక, పలువురు అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యంకు సిపిఐ నాయకులు నివాళి

**వైరా,నవంబర్03,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణపల్లిలో ఇటీవల మరణించిన ఏనుగంటి సత్యం దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర జిల్లా మండల నాయకులు సత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎర్ర బాబు, జిల్లా నాయకులు యామాల గోపాలరావు, మండల కార్యవర్గ సభ్యులు గారపాటి అశోక్, బండారుపల్లి ముత్తయ్య, ఆళ్ల రాంబాబు, రామకృష్ణ, బట్టు లక్ష్మయ్య, నాగేశ్వరరావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గార్ల రైల్వే స్టేషన్‌లో నిలుపుదల కానున్న మణుగూరు ఎక్స్‌ప్రెస్

గార్ల, నవంబర్3 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ చొరవతో గార్ల రైల్వే స్టేషన్‌లో మణుగూరు సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కానున్నదని బిజెపి పార్టీ మైనార్టీ రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిత్యం హైదరాబాద్, వివిధ పట్టణాలకు వర్తక వ్యాపారాల దృష్ట్యా ప్రయాణం చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించిన ఎక్స్‌ప్రెస్ రైలులు నిలుపుదల లేకపోవడంతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్న దృష్ట్యా గతయేడాది పలుమార్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రికి వినతి పత్రాలను అందించి కోరడం జరిగిందని, ఈక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు కూడ వినతి పత్రం అందించి కోరడం జరిగిందని తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి రైల్వేశాఖ మంత్రితో సంప్రదింపులు జరిపగా సమయానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపి నిలుపుదలకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిలుపుదలకు రైల్వేశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల గార్లమండల పరిధి ప్రయాణికులకు గొప్పశుభవార్త అని, దూరప్రాంతాల ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు తొలగిపోతాయని, ప్రయాణికుల తరుపున ప్రధానమంత్రి న నరేంద్రమోది, నిలుపుదలకు నిర్ణయం తీసుకున్న రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, నిలుపుదలకు కృషిచేసిన రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రిడ్జినిర్మాణం జరిగేంత వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదు

గార్ల, నవంబర్3 ప్రభాతవార్త: గార్లమండల కేంద్రానికి సమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం తలపెట్టేంత వరకు అఖిలపక్షం, బ్రిడ్జిసాధన కమిటి ఆద్వర్యంలో ఉద్యమం ఉద్ధృతం చేస్తామని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఐక్య ఉద్యమాన్ని ఆపేది లేదని అఖిలపక్షం నాయకులు సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాద్యక్షులు భూక్య హరినాయక్ అన్నారు. గురువారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో మండల అఖిలపక్షం, బ్రిడ్జిసాధనకమిటి సమన్వయంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా అన్నిపార్టిలు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ సాధనకోసం మదిమ తిప్పక ఉద్యమం చేపట్టాలని తీర్మాణం చేయడం



జరిగింది. రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధికి చెందిన ప్రజలు చెక్‌డ్యాంపై సరియైన రమదారి సౌకర్యం లేక యేండ్ల తరబడి తమప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గడుపుతున్నారని, వరద ప్రవాహంలో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన సంఘటనలో ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రజలను మభ్యపెట్టకుండా కాలయాపన చేయకుండా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంపై జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో అనేకసార్లు ప్రస్తావించడం, ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించడం జరిగిందని, బ్రిడ్జినిర్మాణం కోసం చేస్తున్న పోరాటంలో భవిష్యత్‌లో నావంతు సహాయసహకారాలు అందిస్తామని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ అన్నారు. ఈకార్యక్రమంలో రాంపురం ఉపసర్పంచ్ ఎడవల్లి నవత, అఖిలపక్షం నాయకులు కందునూరి ఈశ్వరలింగం, జడ సత్యనారాయణ, అలవాల సత్యవతి, జస్వంత్ ఠాకూర్, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, వై.కృష్ణారెడ్డి, జంపాల వెంకన్న, భద్రయ్య, వెంకన్న, నాయకులు, బ్రిడ్జి సాధన కమిటి సభ్యులు వెంకట్‌రెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, శ్రీను, సంతోష్‌రెడ్డి, జగదీష్, వీరన్న, ఉపేందర్, రాము, శ్రీకాంత్, మహేష్, లోకేష్, తదితరులున్నారు.

# సమాజం గర్వపడేలా ఉన్నతస్థాయికి చేరుకోవాలి

గార్ల, నవంబర్3 ప్రభాతవార్త: బాల్యదశ నుండియే ఉన్నతలక్ష్యంను ఎంచుకొని లక్ష్యసాధనకై కష్టపడి చదువుకొని కన్నతల్లిదండ్రులు, సమాజం గర్వపడేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని మహబూబాబాద్ మాజీపార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బంజార సేవాసమితి పాఠశాలను మాజీ ఐపిఎస్ అధికారి డిటినాయక్,లతో కలిసి సందర్శించారు. ఈసందర్బంగా పాఠశాల, వసతిని విద్యార్థుల విద్యను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. నిరుపేద విద్యార్థులను పాఠశాలలో చేర్పుకొని తల్లిదండ్రులను మరిపించే విధంగా వసతి,భోజనం అందిస్తు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు విద్యార్థులు సద్వినియోగం చేసుకొనిభవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్‌కు కృషి చేస్తున్న బిఎస్ఎస్ పాఠశాలకు అవసరమైన భూమి కేటాయించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీఐపిఎస్



అధికారి డిటి నాయక్, ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీరు మోహన్‌నాయక్, ఐడిబిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ హీమునాయక్, బంజారాసేవా సమితి వ్యవస్థాపకులు జోగిరాంనాయక్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులున్నారు.

# సరైన పత్రాలు లేని 45 వాహనాలు సీజ్

**-చట్టానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠినంగా వ్యవహరిస్తాం -పాల్వంచ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు**

పాల్వంచ క్రైం, ప్రభాతవార్త : పాల్వంచలో చట్టానికి విరుద్ధంగా ఎవరూ ప్రవర్తించినా సహించేది లేదని పాల్వంచ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు అన్నారు. ఈ మేరకు గురువారం పాల్వంచలో విస్తృతంగా పర్యటించి దమ్మపేట సెంటర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి 45 వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీ.ఐ నాగరాజు మాట్లాడుతూ .. జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ ఆదేశాల మేరకు పాల్వంచలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, అందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. పాల్వంచ మండలంలో ఎక్కువ



భాగంలో యువత చెడు వ్యసనాలకు, మద్యానికి అలవాటు పడి ద్విచక్రవాహనాలపై విచ్చలవిడిగా పగలు, రాత్రి తేడా లేకుండా చక్కర్లు కొడుతున్నారని అన్నారు. చట్టవ్యతిరేకమైన పనులు ఎవరు చేసినా వారు ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు. మండలంలో ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తామని, అందుకు పూర్తిస్థాయిలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు మార్గాలను వీడాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా, లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇచ్చినా వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పాల్వంచ పట్టణ ఎస్సైలు నరేష్, ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.




## పాత మిట్టపల్లిలో టిబి వ్యాధి కల్లె నమూనాల సేకరణ



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 3
తల్లాడ మండలంలోని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో పాత మిట్టపల్లిలో టిబి వ్యాధి కల్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబి నోడల పర్సన్ పెద్ద పుల్లయ్య మాట్లాడుతూ టిబి వ్యాధి నియంత్రణ అందరి బాధ్యత అని టిబి వ్యాది లక్షణాలు రెండు వారాల నుండి కళ్లతో కూడిన దగ్గు రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, సాయంత్రం సమయంలో చెమటలు పట్టడం, జ్వరం రావడం, అలసట నీరసంగా ఉండడపై లక్షణాలు కనిపించినట్లయితే దగ్గరలోని ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో టిబి నిర్దారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టిబి సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ టిబి వ్యాధికి సంబందించిన మందులు పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని, టిబి వ్యాధి నిర్ధారణ అయితే బలమైన ఆహారం తీసుకోవడం కోసం వారికి వారి బ్యాంకు అకౌంట్లలో నెలకు 500 రూపాయలు ప్రభుత్వం జమ చేస్తుందని టిబి వ్యాది గురించి ఎవరు కూడా అపోహలు పెట్టుకోకూడదని టిబి వ్యాధి అనేది పూర్తిగా నయమైపోయే జబ్బు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాగంటి కృష్ణ, టిబి ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్, ఎఎన్ఎం పద్మావతి పాల్గొన్నారు.

## పినపాకలో వరి, మిరప పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 3
మండల పరిధిలోని పినపాకలో తల్లాడ వ్యవసాయ శాఖ, వైరా కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో వరి, మిరప పంటలను పరిశీలించారు. దీనిలో భాగంగా వైరా శాస్త్రవేత్త డాక్టర్ వి చైతన్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్తితుల్లో వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించడం జరిగిందన్నారు. బాక్టీరియా ఆకు ఎండు తెగులు నియంత్రణకుగాను ప్లాంటోమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రాములు లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, మిరపపంటలో వేరుకుళ్ల , బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు గమనించడం జరిగిందని, వేరు కుళ్ల తెగులు నివారణకు గాను కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండిజం 1 గ్రాముల, లీటరు నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కలు మొదలు , చుట్టుప్రక్కన మొక్క మొదలు తడిచేలా పోయాలని సూచించారు అదేవిధంగా బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారణకు గాను కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య, డాక్టర్ జెస్సీ సునీత, డాక్టర్ పి ఎస్ ఎం సునీత, తల్లాడ వ్యవసాయాదికారి ఎండి తాజుద్దీన్, ఎఈఓలు శివకుమార్, గురుమూర్తి, రైతులు వజ్రాల వేమారెడ్డి, కృష్ణారెడ్డి , అనంతరెడ్డి పాల్గొన్నారు.

# తిరుమలకొండ పై కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని వెంటనే నిర్మించాలి

## -అన్నమయ్య గృహసాధన సమితి జాతీయ అధ్యక్షుడు శ్రీశ్రీవిజయశంకరస్వామి డిమాండ్



నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్తః

తిరుమలకొండ పై సమతా ఆధ్యాత్మికమూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్ని వెంటనే పునఃప్రతిష్టాపన చేయాలని అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు శ్రీశ్రీవిజయశంకరస్వామి డిమాండ్ చేసారు. జైభారత్, అన్నమయ్య గృహ సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన అన్నమయ్య గృహసాధన చైతన్య రథయాత్ర గురువారం సాయంత్రం నేలకొండపలి ్ల లోని శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరంను చేరుకుంది. అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు, అన్నమయ్య గృహసాధన సమితి జాతీయ అధ్యక్షుడు శ్రీశ్రీవిజయశంకరస్వామికి శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్ ఘనంగా స్వాగతం పలికారు. అన్నమయ్య గృహ సాధన సమితి, జైభారత్ సంయుక్తంగా సేకరించిన 11 లక్షల యాభైవేల సంతకాలకు శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరంలో అర్చకులు సౌమిత్రిరమేష్ పూజలు చేసారు. జరిగిన సమావేశంలో అన్నమయ్య గృహసాధన సమితి జాతీయ అధ్యక్షుడు శ్రీశ్రీవిజయశంకరస్వామి మాట్లాడుతూ 2003లో తిరుమలకొండ పై కూల్చేసిన సమతా ఆధ్యాత్మికమూర్తి అన్నమయ్య గృహంను, ఆంజనేయ విగ్రహన్ని తిరుమలకొండ పై యథాస్థానంలో టిటిడి బోర్డు వెంటనే నిర్మించాలని ఆయన డిమాండ్ చేసారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అన్నమయ్య గృహసాధన సమితి ఉద్యమాన్ని గ్రామాలలోకి తీసుకు వెళ్ళేందుకు సిద్దంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి

దున్నలక్ష్మేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరన్న, జైభారత్ జాతీయ కార్యదర్శి సత్యనారాయణ గోల, జైభారత్ బిసి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుండు వెంకన్న, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి ఇమ్మయ్య, జైభారత్ రాష్ట్ర నాయకులు రాఘవదాస్, జానపద వృతి కళాకారుల సంఘం సభ్యులు వేముల సదానందం, లింగయ్య తదితరులు

## పాల్వంచలో వాహనాలు తనిఖీలు

### - సరైన పత్రాలు లేని 45 వాహనాలు సీజ్

పాల్వంచ క్రైం, నవంబర్ 3 - ప్రభాతవార్త:



పాల్వంచలో చట్టానికి విరుద్దంగా ఎవరు ప్రవర్తించినా సహించేది లేదని పాల్వంచ సర్కిలర్ ఇన్స్పెక్టర్ నాగరాజు అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి పాల్వంచలో విస్త్రతంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. దమ్మపేట సెంటర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిరహించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను , సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి 45 వాహనాలను స్టేషన్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాల్వంచలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో భాగంగా విస్త్రతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరేష్, ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్‌భగీరథ ద్వారా సాగునీరు అందించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండలంలోని మిషన్‌భగీరథ ద్వారా మండల ప్రజలకు త్రాగునీరు అందించాలని భగీరథ ప్లాంట్‌లోని ప్రమాదాలు జరగకుండా నివారించి గట్టి చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ సిబ్బందిని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఆదేశించారు. పర్ణశాల గ్రామంలో ఉన్న మిషన్‌భగీరథ ప్లాంట్‌ను గురువారం ఆమె సందర్శించారు. గత సంవత్సరం ప్లాంట్‌లోని క్లోరోసెస్ కెమికల్ లీక్ అవ్వడం వల్ల అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని, మరలా అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలో సక్రమంగా మిషన్‌భగీరథ ద్వారా ప్రజలకు ప్రతి రోజు మంచినీరును అందించాలని ఆమె సిబ్బందికి తెలిపారు.

## ఆడపిల్లలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే



కొత్తగూడెం, నవంబర్ 3 - ప్రభాతవార్త:

పేదోళ్ల ఆడపిల్లలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్ నిలిచారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు సంబంధించిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 54 మందికి రూ.54,06,428 అందించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తహసీల్దార్ నాగరాజు, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న ఇరువురు వ్యక్తులు అరెస్టు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::



పట్టణంలో పట్టణ సీ.ఐ నాగరాజురెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపడుతుండగా ఇరువురు వ్యక్తులు కేటియం బండిపై అనుమానస్పదంగా కనిపించడంతో వారిని ఆపి తనిఖీలు చేయగా వాహనంలో 6 కేజీల గంజాయి బయటపడింది. వెంటనే ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ద్విచక్రవాహనాన్ని, గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను విచారింగా గాజుల పరమేష్, అభిషేక్‌లుగా తేలిందని, వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సీ.ఐ తెలిపారు.

## ఫింగర్ స్కానర్‌తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రాంతాల్లో పాల్వంచ సీ.ఐ నాగరాజు, బూర్గంపహాడ్ అదనపు ఎస్సై రమణారెడ్డి ఏకకాలంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. సారపాక సెంటర్‌లో పలు వాహనాలు తనిఖీల్లో భాగంగా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. దుకాణాల ముందు వాహనాల పార్కింగ్ చేయరాదని సూచించారు. అధునాతన యంత్రం వాడుతూ వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులతో చలానాలతో పాటు పాత నేరస్తులు ఎవరైనా ఉంటే గుర్తించే విధంగా ఆధునాతన యంత్రం ఫింగర్ స్కానర్‌తో తనిఖీలు నిర్వహించారు. వీరు గత వారం నుండి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో హెడ్‌కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ సాగర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బైండోవర్‌ను ఉల్లంఘించిన నిందితుల రిమాండ్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 03, ప్రభాతవార్తః

కొంతమంది అక్రమ బెల్లం, గుడుంబా విక్రయాలు జరుపుతున్న క్రమంలో ఎక్సైజ్ శాఖాధికారులు అక్రమ రవాణాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఇలాంటి క్రమంలోనే మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురానికి చెందిన బానోత్ బుజ్జి, సాలార్‌తండాకు చెందిన భూక్యా బద్రి, బానోత్ కవిత, ఆంగోతు సరోజ, బూడిదగడ్డ తండకు చెందిన బానోత్ సునీత అనే ఐదుగురు మహిళా ముద్దాయిలు ఎక్సైజ్ శాఖకు చెల్లించాల్సిన రుసుములు చెల్లించకపోవడంతో న్యాయస్థానం తీర్పు ప్రకారం ఐదుగురు మహిళా నిందుతులను ఖమ్మం జైలుకు తరలించడం జరిగిందని గురువారం ఎక్సైజ్ సిఐ రమేష్ చందర్ తెలపారు.




## నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయండి



నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్తః

అనివార్య కారణాల వలన పనులు నిల్చిపోయిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, నర్సరీల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిఆర్‌డివో పిడి విద్యాచందన వెల్లడించారు. గురువారం ముజ్జుగూడెం, సదాశివపురం గ్రామాలను డిఆర్‌డివో పిడి విద్యాచందన, ఏపిడి శ్రీనివాస్ సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, సదాశివపురం గ్రామ సర్పంచ్ యాతాకుల లక్ష్మీ, ఎంపివో శివ, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ముజ్జుగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇజిఎస్ జేఇ, టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీతో కలిసి రాయల పాదయాత్ర



నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్తః

ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు కొంత దూరం రాహుల్‌గాంధీతో కల్సి పాదయాత్ర జరిపారు. సిఎల్పీ నాయకుడు మల్లు భట్టివిక్రమార్క చొరవతో రాయల నాగేశ్వరరావును రాహుల్‌గాంధీకి పరిచయం చేసారు. జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు తాను పాలేరు నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ బలోపేతం కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలను రాహుల్‌గాంధీకి వివరించి చెప్పారు.

## అవినీతి నిర్మూలనకు పౌరులు కృషి చేయాలి



తిరుమలాయపాలెం,నవంబర్ 3, ప్రభాతవార్త :

సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టే విధంగా పౌరులందరూ కృషి చేయాలని కేంద్ర వస్తు సేవల పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈ రత్నాకర్ గురువారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మేడిదపల్లి గ్రామంలో సర్పంచ్ బండ్ల విజయ సురేస్ అధ్యక్షతన విజిలెన్స్ ఎవర్నేస్ వీక్ కార్యక్రమంపై ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... ప్రజా ప్రతినిధులు పాలనలో పాదర్శకత పాటిస్తూ ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాలని కోరారు. ఈ సందర్బంగా అవినీతి అంతం మనపంతం అంటూ అవినీతి నిర్మూలనపై ఫౌరులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పల్లె ప్రకృతి వనంలో అధికారులతో కలిసి ఆయన మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, ఎస్సై వరాల శ్రీనివాస్, ఎంపీవో రాజేశ్వరి, ఏపీవో నర్సింహారావు, ఎంపీటీసీ ఎర్ర పుష్పలత, ఉప సర్పంచ్ ఉపేందర్‌రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్, ఐకెపి సీసీలు దేవసుందరం, బండ్ల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు లచ్చిరెడ్డి, వెంకటరామరెడ్డి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.